# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 41 | మంగళవారం 11-02-2025 | పేజీలు : 12 | వెల-6


## రాష్ట్రానికి ఏం చేశారు ?



**వైసీపీ నేతలకు టీడీపీ ఎంపీల సూటి ప్రశ్న**

**సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రాభివృద్ధికి నిధులు: లావు**

**మిథున్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టించేలా మాట్లాడారు: కలిశెట్టి**

**పాడి రైతులను దోచుకున్న ఘనుడు పెద్దిరెడ్డి: దగ్గుమళ్ల**

**300 కోట్లకు రైతులను మోసం చేసిన మిథున్‌రెడ్డి: శబరి**

న్యూఢిల్లీ,ప్రతినిధి పల్లె వెలుగు

'అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం కోసం ఏం చేశామో చెప్పకుండా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పనితీరును విమర్శించడం సబబు కాదు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో అసలు అభివృద్ధి జరగలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి' అని అని టీడీపీపీ నేత లావు శ్రీకృష?దేవరాయలు అన్నారు. సోమవారం ఇక్కడ ఏపీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుమళ్ల ప్రసాదరావు, బైరెడ్డి శబరి, శ్రీభరత్‌తో కలసి లావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం కేంద్రం నుంచి సాధించుకున్న నిధుల వివరాలను వివరించారు. 'మేం అధికారంలోకి వచ్చిన 8నెలల్లోనే పోలవరానికి కేంద్ర రూ.12 వేల కోట్లు ఇచ్చింది. రాబోయే నాలుగేళ్ల కాలంలో ఇంకా సాయం చేస్తుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 17 కొత్త వైద్య కళాశాలల్లో ఐదు కాలేజీల నిర్మాణ పనులు కొంతమేర జరిగాయి.

2లో

**ఏపీలో పెరిగిన మద్యం ధరలు... నేటి నుంచే అమలు**





**15 శాతం ధరలు పెంచిన ఏపీ ప్రభుత్వం**

**రూ.99కి విక్రయించే బ్రాండ్లు, బీరు మినహా మిగిలిన మద్యం రకాల ధర పెంపు ఉత్తర్వులు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ**

2లో

## రేసు గుర్రాల్లో జోష్ ఏదీ !



**కార్యదర్శుల స్థాయిలో కనిపించని చురుకు**

**శాఖలను నడిపించాల్సిన సారథులు వీరే**

**అధికారులపై కొరవడిన సమర్థ పర్యవేక్షణ**

**శాఖలను ఇష్టారాజ్యంగా భావిస్తున్న కొందరు**

**కీలక జీవోల జారీలోనూ గజిబిజి తీరు**

**బేరాల కోసం వ్యూహాత్మకంగా ఫైళ్ల పెండింగ్**

**ఇప్పటికీ హైదరాబాద్‌లోనే వీకెండ్ మకాం**

**ఇలాగైతే పాలనలో పరుగు ఎలా?**

అమరావతి ప్రతినిధి పల్లె వెలుగు

ఇది ఐదేళ్ల కిందటి సంగతి! కేంద్రంలో కార్యదర్శి హోదాలో పనిచేస్తున్న ఓ అఖిల భారత సర్వీసు అధికారి ఢిల్లీలోని హోటల్‌లో ఒక ప్రైవేటు వ్యక్తిని కలిశారు. భేటీ ముగించుకొని బయటకు రాగానే... ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఫోన్! "మీరు కలిసింది సరైన వ్యక్తిని కాదు! మరోసారి ఇలాంటివి రిపీట్ చేయవద్దు" అని ఆ అధికారికి ఫోన్‌లో గట్టి హెచ్చరిక ఇచ్చారుి.

2లో



## గాలిమేడలు !

**పట్టా ఇచ్చారు.. స్థలం ఇవ్వలేదు.. పేదలకు జగనన్న మోసం**

**25 వేల మందికిపైగా గగ్గోలు**

**బెజవాడలోనే 2 వేల మంది ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో పేర్లు**

**ఆ స్థలం మాత్రం భూమ్మీద లేదు**

**కొత్తగా మరో అవకాశం లేదు**

**దిక్కుతోచని పట్టాదారులు**

**ఆదుకోవాలని కూటమి సర్కారుకు మొర**

పల్లె వెలుగు ఛీఫ్ బ్యూరో

గొప్పల కోసం జగన్ చేసిన నిర్వాకం ఇల్లు లేని పేదలకు శాపంగా మారింది. గత ప్రభుత్వాలు, పాలకుల కంటే తాను పేదలకు ఎక్కువ మేలు చేశానని డప్పు కొట్టుకోవడానికి ఎడాపెడా పట్టాలిచ్చేశారు. పట్టాలైతే ఇచ్చారు కానీ వేలాది మందికి గజం భూమి కూడా ఇవ్వలేదు. ఆ భూమి ఎక్కడుందో కూడా చూపించలేదు. నిజానికి చూపించడానికి భూమే లేదు. ఇలా జగన్ సర్కారు దాదాపు 25 వేలమందికి పైగా పేదలను మోసం చేసినట్టు అంచనా. పేదలకు గాలిలో మేడలు కట్టించిందన్నమాట. ఆ పట్టాలకు భూమి లేకపోవడంతో ఇళ్లు ఎక్కడ కట్టుకోవాలో తెలియక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

### పట్టా మాత్రమే ఇచ్చారు

జగనన్న కాలనీ కింద పట్టా అయితే ఇచ్చారు కానీ హద్దులు మాత్రం చూపలేదు. ఆ స్థలం ఎక్కడ ఉందో కూడా ఇంతవరకు తెలియదు. ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం నవరత్నాల కింద ఇంటి స్థలం లబ్ధి పొందినట్లు ఉంది. ఆ స్థలాన్ని మా పేరుతో ఇంకెవరయినా తీసుకున్నారేమో అనే అనుమానం ఉంది. గత ప్రభుత్వం స్థలం ఇచ్చినట్లు చెప్పిందే కానీ దానిని చూపించకుండా మోసం చేసింది. ఈ ప్రభుత్వం అయినా మాకు ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతున్నాం.

**– బైలడుగు అంజలి, ముక్తేశ్వరం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా**



## వైసీపీ నేత పెద్దిరెడ్డిపై విరుచుకుపడ్డ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**రాష్ట్ర అభివృద్దే టీడీపీ ప్రభుత్వ ద్యేయం**


**లోక్ సభలో ఎంపీ పురందేశ్వరిపై వైసీపీ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**

ఢిల్లీ ప్రతినిధి. ఫిబ్రవరి 10 .పల్లె వెలుగు ):వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధారాలతో దొరికిన దొంగ అని, వందలాది ఎకరాల అటవీ భూములు ఆక్రమించారని రుజువులతో బయటపడ్డాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.సోమవారం ఢిల్లీ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు.

2లో



## చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి పట తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్



**చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి ఖండించిన పవన్ కళ్యాణ్**

**రంగరాజన్ కు అండగా ఉండాలని జనసేన శ్రేణులకు నిర్దేశం**

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రంగరాజన్ పై ఒక మూక దాడి చేసిందని తెలిసితీవ్ర ఆవేదనకు గురయ్యానని వెల్లడించారు. రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇది ఒక వ్యక్తిపై కాదు... ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలని స్పష్టం చేశారు. "కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మపరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు... పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్ పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటనేది పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి.

సనాతన ధర్మ పరిరక్షణ కోసం రంగరాజన్ నాకు పలు విలువైనసూచనలు అందజేశారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియజేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్లి రంగరాజన్ ను పరామర్శించి, అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇవ్వాలని జనసేన తెలంగాణ విభాగానికి దిశానిర్దేశం చేశాను" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# రేసు గుర్రాల్లో జోష్ ఏదీ!

అంటే, ఆ అధికారి ఎవరిని కలుస్తున్నారు? కలిసిన వ్యక్తి ఎలాంటి వాడో కూడా కనిపెట్టి హెచ్చరించారన్న మాట! మోదీ రెండోసారి ప్రధానమంత్రి అయ్యాక ఇలాంటి హెచ్చరికలు చాలా మంది బ్యూరోక్రాట్లకు జారీ అయ్యాయి. పద్ధతి మార్చుకోని వారిని కంపల్సరీ రిటైర్‌మెంట్ కింద ఇంటికి పంపించిన ఉదంతాలూ ఉన్నాయి! ఉన్నతస్థాయి అధికారులపై ఢిల్లీలో ఉండే నియంత్రణ, నిఘా ఇది! ఆయా అధికారులు బయట చేస్తున్న వ్యవహారాలపైనే ఇంతలా కన్నేసి ఉంచారంటే... ఆఫీసు వ్యవహారాల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేముంది! మరి... ఏపీలో ఏం జరుగుతోందో తెలుసా? ఏ బ్యూరోక్రాట్ ఏం పని చేస్తున్నారు? ఆఫీసుకు ఏ సమయంలో వస్తున్నారు? ప్రభుత్వ పనిచేస్తున్నారా? ప్రైవేటు పనుల్లో ఎక్కువ నిమగ్నమయ్యారా? ఎన్ని ఫైల్స్‌ను క్లియర్ చేశారు? ఏ ఫైలును ఎందుకు ఆపారు? ఆన్‌లైన్ పార్కింగ్‌లో ఎన్ని ఫైళ్లు దాచిపెట్టారు? దీనిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందా?... అంటే లేదనే చెప్పాలి. దీంతో పలువురు ఉన్నతస్థాయి అధికారులు ప్రభుత్వ పనికన్నా సొంతపనులపైనే ఎక్కువ ద ృష్టిపెడుతున్నారు. కొందరు జగన్ అనుకూల అధికారులు మరో అడుగు ముందుకేసి కులం, మతం సంఘాల సమావేశాలను ఏర్పాటు చేయడంలో బిజీగా ఉంటున్నారు. మరి కొందరు ప్రాంతాల వారీగా భేటీలు జరుపుతున్నారు. తమను ప్రభుత్వం గమనిస్తోందన్న భయం లేకపోవడంతో కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. శాఖలకు సారథుల్లాంటి అధికారులే ఇలా ఉంటే... ప్రభుత్వం తమ లక్ష్యాలను చేరుకునేదెలా అనే ప్రశ్న తలెత్తుతోంది.

**వారే కీలకం...** సంక్షేమ పథకాల అమలు, అభివ ృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో కీలకపాత్ర ఉన్నతాధికారులదే! ప్రభుత్వం రథమైతే... రేసుగుర్రాలు వీరే!

కానీ... ఇప్పుడు వీరిలోనే జోష్ కనిపించడంలేదు. కేబినెట్ నిర?యంపై ఫైలు కదిలించి ఉత్తర్వులు జారీ చేయడంలో అధికారుల పాత్రే కీలకం! ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో మంత్రులకు ర్యాంకులు ఇచ్చారు. నిజానికి... ఈ విషయంలో మంత్రుల పాత్ర చాలా పరిమితం. ఫైలు మొదలు పెట్టడం నుంచి చివరికి తీసుకు రావడంలో అధికారులదే కీలక పాత్ర. తమ విధానాల మేరకు ఉందో లేదో పరిశీలించి ఫైల్‌పై సంతకం చేయడానికే మంత్రి పరిమితం! కానీ... మంత్రులకు ర్యాంకులు ఇచ్చారు! అధికారులను మినహాయించారు!

**గజిబిజి నిర?యాలు..** ప్రభుత్వ విధానం, ఆలోచన ఒకటి! అధికారులు చేసేది మరొకటి! దీంతో... గజిబిజి జీవోలు వెలువడుతున్నాయి. తర్వాత తప్పు తెలుసుకుని వాటిని దిద్దుకోవాల్సి వస్తోంది. ఇటీవల ఇలాంటి అనేక ఘటనలు జరిగాయి. ఉదాహరణకు... ప్రభుత్వం కార్పొరేషన్ల చైర్మన్, సభ్యుల వేతనాల విషయంలో కేటగిరీలు విభజించి వివక్ష చూపించారు. ఈ వివక్షపై విమర్శలు రావడంతో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఇక... ప్రజాసంక్షేమం, అభివ ృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రభుత్వ నిర?యం తీసుకుంటే... అందుకు అధికారులు ఏర్పాట్లు చేయాల్సిందే. అందుకు సంబంధించిన ఫైళ్లను పెండింగ్ పెట్టకూడదు. కానీ... ఈ విషయంలో కొందరు అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ప్రభుత్వం ముందు 'ఎస్' చెప్పేసి... ఆఫీసుకు వచ్చాక కొర్రీలువేసి ఫైలును పెండింగ్ కొండలో చేర్చుతున్నారు. కొందరు అధికారుల 'ఇష్టాఇష్టాలు' మరీ శ్రుతిమించిపోతున్నాయి. వ్యక్తిగతంగా కాసులు కురిపించే ఫైళ్లను భారీగా పెండింగ్ పెట్టి... తర్వాత బేరాలు కుదర్చుకుంటున్నారు. కొందరైతే ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలియకుండా, ఆన్‌లైన్ ఈ–ఆఫీస్ పార్కింగ్‌లో పెడుతున్నారు. వాటిని సెటిల్ చేయడం కోసం, తమకు అనుకూలమైన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు ఫైళ్లపై పర్యవేక్షణ లోపించి ఏ ఫైల్‌ను, ఎందుకు పెండింగ్‌లో పెట్టారో కూడా ప్రభుత్వానికి తెలియని పరిస్థితి ఉందని సీనియర్ అధికారులు చెబుతున్నారు.

**పని చేయించుకోవాలి కదా...** కార్యదర్శుల స్థాయిలో అధికారుల కొరత ఉన్న మాట నిజమే! అయితే... గతంలో జగన్‌కు అనుకూలంగా పనిచేశార ని కొందరు అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం పక్కన పెట్టింది. వారు ఏ పనీ చేయకుండా వేతనాలు, అలవెన్సులూ, ఇతర సదుపాయాలన్నీ పొందుతున్నారు. ఖాళీగా ఉండే కొందరు హైదరాబాద్ కేంద్రంగా వ్యాపారాలు చేసుకుంటున్నట్లు చర్చ జరుగుతోంది. దీనివల్ల ఇతర అధికారులపై పని భారం పెరుగుతోంది. అలా కాకుండా... ఖాళీగా ఉన్న అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించి వారి పనితీరుపై పర్యవేక్షణ కొనసాగించాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గతంలో జగన్‌తో బాగా అంటకాగిన ఓ అధికారి ఇప్పుడు ఖాళీగా ఉంటూ... కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కులాలను రెచ్చగొట్టే పనిలో బిజీగా ఉన్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సి ఉంది.

**అదే అరాచకం..** ఐదేళ్ల జగన్ జమానాలో నెలకొన్న అరాచకం ఇప్పటికీ కొనసాగుతోంది. కొందరు అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండటం లేదు. హైదరాబాద్‌లో మకాం ఉంటూ అమరావతిలో అద్దె పొందుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నమే హైదరాబాద్‌కు వెళ్లి... సోమవారం నింపాదిగా అమరావతికి వచ్చేవాళ్లు అత్యధికులు! రెగ్యులర్ పోస్టుతోపాటు ఆయా శాఖల అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) చూస్తున్న పెద్దసార్లు కొందరు ప్రభుత్వ కార్లను విచ్చలవిడి గా వినియోగిస్తున్నారు. అధికారులకూ హాజరు తప్పనిసరి. కానీ... ఎవరూ పట్టించుకోరు. కొందరు అధికారులు ఎప్పుడు ఆఫీసుకు వస్తారో, ఏ సమయంలో ఎక్కడ ఉంటారో కూడా తెలియడంలేదు. విజిటింగ్ అవర్స్‌లో ప్రజలకు అందుబాటులో ఉండటంలేదు. ముఖ్యమంత్రి సమీక్షలు ఉన్నప్పుడు మాత్రం సచివాలయానికి వచ్చి హడావుడి చేసే అధికారులూ ఉన్నారు.

# గాలిమేడలు !

**కాగితాలే మిగిలాయి** ఈ ఫొటోలో ఉన్న మహిళ పేరు బొజ్జపు లోవలక్ష్మి. తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం పట్టణం చిట్టోడితోటకు చెందిన ఆమె అద్దె ఇంట్లో ఉంటున్నారు. నాలుగేళ్ల క్రితం సెంటు స్థలం మంజూరైందని చెప్పి ఇంటి స్థలం పట్టా ఇచ్చారు. కానీ స్థలం అప్పగించలేదు. గత ఏడాది ఫిబ్రవరిలో రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి రమ్మని చెప్పి రిజిస్ట్రేషన్ చేసిన కాగితం చేతిలో పెట్టారు. ఆ కాగితాలే మిగిలాయి. ఇచ్చిన స్థలం ఎక్కడ ఉందో కూడా ఆమెకు తెలియదు.

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు (ఎన్‌పీఐ) పథకం పేరిట జగన్ చేసిన భూ పంపిణీ ప్రహసనంగా మారింది. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర, పట్టణ ప్రాంతాల్లో సెంటు భూమి చొప్పున.. రాష్ట్రమంతా మొత్తం 33 లక్షల మందికి సంత ృప్తికరస్థాయి(శాచురేషన్)లో ఇచ్చామని జగన్ గొప్పలు చెప్పారు. కానీ ఆచరణలో లక్షల మందికి ఇళ్ల స్థలాలు లేకుండా పోయాయి. గత టీడీపీ ప్రభుత్వం కంటే సంఖ్యాపరంగా ఎక్కువ మంది పేదలకు సొంతింటి స్థలాలు ఇవ్వాలని జగన్ ప్రయత్నించారు. ఆ ఆలోచన సరైందే అయినా ఆచరణలో విఫలమయ్యారు. నవరత్నాల కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలు కొందరికే దక్కాయి. లక్షలాది మందికి అసలు ఇవ్వలేదు. కొందరికి పట్టాలు, మరికొందరికి స్థలాలు ఇవ్వకున్నా ఇచ్చినట్టుగా గొప్పలు చెప్పుకొన్నారు. దారుణం ఏంటంటే... దాదాపు 25 వేలమందికి పైగా ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లుగా రికార్డులైతే రూపొందించారు కానీ స్థలాలు మాత్రం ఇవ్వలేదు. ఒక్క విజయవాడ నగర పరిధిలోనే దాదాపు 2000 మంది బాధితులు ఉంటారని అంచనా. విజయవాడ నగర బాధితులది మరో విషాదగాథ. లేని భూమిలో ఇంటి నిర్మాణం కోసం సగటున ఒక్కో లబ్ధిదారుడు 35 వేల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించారు. డబ్బులు లేవన్నా.. డ్వాక్రా సభ్యులు కావటంతో వారికి రుణాలిప్పించి మరీ డబ్బులను వసూలు చేశారు. ఇప్పుడు వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

**తిరిగి తిరిగి విసిగిపోయా** గత ప్రభుత్వం మాకు పట్టా ఇచ్చిందే కానీ స్థలం చూపించలేదు. ఆఫీసుల చుట్టూ తిరిగి విసిగిపోయాం. లబ్ధిదారుల జాబితాలో మా పేరు ఉంది. కానీ స్థలం మేం చూడనేలేదు. ఈ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఆశతో ఎదురుచూస్తున్నాం. – జంగా సంధ్యారాణి,

**జయంతిపేట, చీరాల**

**ఓట్లు దండుకునేందుకు...** ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలనే దురుద్దేశంతో జగన్ సర్కారు.. లేని భూమికి పట్టాలు ఇచ్చింది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం పట్టా పొందిన వారి పేర్లు ఇళ్ల స్థలాల లబ్ధిదారుల జాబితాలో ఉంటాయి. నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి జీవితంలో ఒకసారే ఇంటి స్థలం ఇస్తారు. రెండోసారి ఇవ్వరు. ఈ లెక్కన జగన్ సర్కారు దగ్గర పట్టాలు మాత్రమే పొందిన వారు కూడా ఇళ్ల స్థలాల లబ్ధిదారులే. వారికి భూమి పొజిషన్ చూపించకున్నా పట్టా ఉంది కాబట్టి లబ్ధిదారుల జాబితాలో ఉన్నట్లే లెక్క. ఇక వారు మరోసారి ప్రభుత్వ స్థలం పొందే అవకాశం లేదు. కూటమి సర్కారు పేదలకు స్థలాలు ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామని ప్రభుత్వం పాలసీ ప్రకటన చేసింది. మార్గదర్శకాలు విడుదలయ్యాయి. జగన్ సర్కారు నుంచి లేని భూమికి పట్టాలు పొందిన వారి పరిస్థితి ఇప్పుడు రెంటికీ చెడ్డరేవడిలా మారింది. పట్టాలు పొందారు కాబట్టి లబ్ధిదారుల జాబితాలో వారుంటారు. కాబట్టి కొత్తగా ఇచ్చే స్థలాల జాబితాకు వారు అనర్హులు. జగన్ ఇచ్చామన్న భూమి ఎక్కడుందో తెలియదు. కొత్తగా స్థలం తీసుకోలేరు. దీంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

**విజయవాడ బాధితుల మొర** విజయవాడలోని 2 వేల మంది బాధితుల్లో తూర్పు నియోజకవర్గంలో 1270 మంది, విజయవాడ పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలలో మిగిలినవారు ఉన్నారు. వణుకూరు, ఉప్పులూరు, కొండపావులూరు, కోలవెన్ను గ్రామాలలోని లే అవుట్లలో పట్టాలు ఇచ్చినా వారికి ప్లాట్లు చూపలేదు. కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని టీడీపీ కార్పొరేటర్లకు మొరపెట్టుకుంటున్నారు. పటమట 13 వ డివిజన్‌లో 'ఆంధ్రజ్యోతి' ఇటీవల 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బా?ధిత మహిళలు స్థానిక కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. లేని భూమిలో పేదలకు పట్టాలు ఇవ్వడం జగన్ సర్కారు చేసిన తప్పు. దీన్ని కూటమి సర్కారు సరిదిద్దాలని బాధితులు కోరుతున్నారు. పట్టాలు మంజూరయినా భూమిని పొజిషన్‌లో చూపనివారి పేర్లు గత ప్రభుత్వం రూపొందించిన లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించి, కూటమి ప్రభుత్వం కొత్తగా వారికి స్థలాలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని రెవెన్యూ అధికార వర్గాలు చెబుతున్నాయి.

**స్థలం చూపలేదు** ఈ ఫొటోలో ఉన్న మహిళ పేరు రేష్మ. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని హనుమేషనగర్ సమీపంలోని గుట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాలుగున్నరేళ్ల క్రితం జగనన్న కాలనీలో ఒక సెంటు స్థలం ఇచ్చారు. ఆమె పేరుతో రిజిస్ట్రేషన్ చేసినట్లుగా పట్టా ఇచ్చారు. కానీ స్థలం ఎక్కడుందో చూపించలేదు. స్థలాన్ని చూపించాలని వార్డు కౌన్సిలర్‌ను ఎన్నిసార్లు అడిగినా కాలయాపన చేశారు. ఆమెకు కేటాయించిన స్థలం ఉందా? ఎవరైనా కబ్జా చేశారా అనేది తెలియదు. రేష్మ భర్త మున్వర్ బాషా ఎలక్ట్రీషియన్. నెలకు రూ.3 వేలు చెల్లించి అద్దె ఇంట్లో ఉంటున్నారు. స్థలం చూపిస్తే చిన్న గుడిసైనా వేసుకుని, అందులో నివాసం ఉంటామని, అద్దె భారమైనా తగ్గుతుందని రేష్మ అంటున్నారు. కూటమి ప్రభుత్వమైనా ఆ స్థలం ఎక్కడుందో చూపించాలని కోరుతున్నారు.

**పట్టా ఇచ్చారంతే..** ఈ ఫొటోలో ఉన్న మహిళ పేరు మారెక్క. ఆమె స్వగ్రామం అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్. ఈమె దివ్యాంగురాలు. గ్రామ సమీపంలోని తిమ్మాపురం రోడ్డులో సర్వే నంబరు 216బీలో జగనన్న లే అవుట్ వేశారు. అందులో 101 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు. మారెక్కకు కూడా అదే లే అవుట్‌లో స్థలం కేటాయించినట్లు చూపించి, నాలుగన్నరేళ్ల క్రితం పట్టా కాగితం ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఆ స్థలాన్ని ఆమె పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. స్థలం ఎక్కడుందో చూపించాలని వీఆర్వోను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదు. ఆర్డీటీ సంస్థ కట్టించి ఇచ్చిన ఒక చిన్న గదిలో మారెక్క, వారి బంధువు ఒకరు ఉంటున్నారు. స్థలం చూపితే చిన్న కొట్టమైనా వేసుకుంటామని మారెక్క అంటున్నారు.

## ఇదీ జగన్ లెక్క

మొత్తం 33 లక్షల మంది పేదలక ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లుగా జగన్ ప్రభుత్వం గొప్పలు చెప్పింది. ఇదీ వాస్తవం

ఇప్పటికీ 9 లక్షల మంది పేదలు జగన్ సర్కారు ఇచ్చిన ఇంటి పట్టాలు తీసుకోలేదు. రాజధాని అమరావతిపై కోపంతో ఆర్–5 జోన్‌లో 50 వేలమందికి స్థలాలు కేటాయించారు. న్యాయ వివాదంతో ఇదీ అమల్లోకి రాలేదు.

4 లక్షల టిడ్కో ఇళ్లు కూడా ఈ జాబితాలో చేర్చారు.

3.8 లక్షల మేర ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ, 2.75 లక్షల మేర పేదల సొంతింటి స్థలాలు కూడా జాబితాలో ఉన్నాయి. దాదాపు 25 వేలమందికి పైగా పట్టాలు ఇచ్చి ఆ స్థలాలు ఎక్కడున్నాయో చూపలేదు. గజం కూడా ఇవ్వలేదు.

# వైసీపీ నేత పెద్దిరెడ్డిపై విరుచుకుపడ్డ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలలో వందలాది ప్రభుత్వ, ప్రయివేట్ భూములు ఆక్రమించారని ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నాయని, రిజర్వాయర్ నిర్మాణం పేరుతో ప్రభుత్వ ధనం తన సొంత సంస్థ ద్వారా ధోసుకున్నాడని ప్రభుత్వ విచారణలో బయటపడిందన్నారు. పెద్దిరెడ్డి అక్రమ గ్రైనెట్ అక్రమాలు, మా రాయలసీమ పాడి రైతులను కూడా మోసం చేశారని ఆమె వివరించారు. వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ప్రతిధీ ఆధారాలతో చూపిస్తూ తాను మాట్లాడుతున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఇదేళ్ళు అభివ ృద్ధిని గాలికొదిలేసి ఏడు నెలల టీడీపీ నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్ర అభివ ృద్దే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ బైరెడ్డి శబరి నొక్కిచెప్పారు. పోలవరం ప్రాజెక్టును, కడపలో స్టీల్ ప్యాక్టరీని పట్టించుకోని వైసీపీ నేతలు మా టీడీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయండం పట్ల రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని, లోక్ సభలో ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరిపై వైసీపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలను ఒక మహిళా ఎంపీ గా తీవ్రంగా ఖండిస్తున్నానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఓ విలేకరి ప్రశ్నకు ఎంపీ శబరి స్పందిస్తూ ఢిల్లీలో కూర్చొని ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధి గురించి మాట్లాడితే ఎలా తెలుస్తుందని, క్షేత్ర స్థాయిలో టీడీపీ ప్రభుత్వం గత వైసీపీ పాలనకన్నా మెరుగ్గా అభివ ృద్ధి చేస్తుందన్నారు.

## రాష్టానికి మీరేం చేశారు?

రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మూడు వైద్య కళాశాలల్లో ఒక కాలేజీ నా నియోజకవర్గంలో నిర్మాణంలో ఉంది. రాష్ట్రప్రభుత్వం తన నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణం ఆగిపోయింది. మిగతా మెడికల్ కాలేజీలకు గత ప్రభుత్వంలో భూములు మాత్రమే కేటాయించారు' అని లావు పేర్కొన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... 'కూటమి ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులతో పాటు రాష్ట్రానికి దక్కాల్సిన గౌరవం కూడా దక్కుతున్నందున నాకెంతో సంతోషంగా ఉంది. లోక్‌సభలో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టించేవిధంగా మాట్లాడారు' అన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ... 'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. వైసీపీ నేత పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పాడి రైతులను తక్కువ ధరకు పాలను అమ్మాలని బెదిరించేవారు' అని ఆరోపించారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, 'వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి సంబంధించి రూ.3 వేల కోట్ల లిక్కర్ స్కాం బయటపడడంతో లోక్‌సభలో ఆయన మతితప్పి మాట్లాడుతున్నారు. రిజర్వాయర్లు పేరిట రైతుల నుంచి రూ.300 కోట్లు వసూలు చేసి మోసం చేశారు. లోక్‌సభలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిపై, మిథున్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను లోక్‌సభ స్పీకర్ ద ృష్టికి తీసుకెళ్లి, ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరుతాం' అన్నారు.

## ఏపీలో పెరిగిన మద్యం ధరలు... నేటి నుంచే అమలు

ఏపీలోని కూటమి ప్రభుత్వం మద్యం ధరలపై కీలక నిర?యం తీసుకుంది. మద్యం ధరలపై 15 శాతం పెంచుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, రూ.99కి అమ్మే మద్యం బ్రాండ్లు, బీర్లకు ఈ ధర పెంపు వర్తించదు. మిగతా అన్ని రకాల మద్యంపై... పెంచిన ధరలు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పెంచిన ధరలు నేటి నుంచే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రాష్ట్రంలో మద్యం విక్రయాలపై మార్జిన్ ను ప్రభుత్వం ఇటీవలే 14.5 నుంచి 20 శాతానికి పెంచింది. ఇప్పుడు 15 శాతం ధరల పెంపుతో మందుబాబులకు షాకిచ్చింది. దేశీయ తయారీ ఫారెన్ లిక్కర్, ఫారెన్ లిక్కర్ కేటగిరీ మద్యంపై ఏఆర్ఈటీ (అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్) విధించనున్నారు.

## ప్రజావాణి లో జోనల్ కమిషనర్ కు వినతిపత్రాలు అందజేసిన: మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి




**హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 10:** సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో జెడ్సీ రవికుమార్ తో సమావేశమైన వినతిపత్రాలు అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పార్కులు, శ్మశానవాటికల అభివ ృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, అదే విధంగా సి.సి రోడ్ల ఏర్పాటుకు కూడా నిధులు కేటాయించాలని కోరుతూ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందేజేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, రావుల అంజయ్య, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు రాము యాదవ్, సీనియర్ నాయకులు నిర్ అమీనుద్దిన్, తదుతరులు ఉన్నారు.




## అంబర్ పెట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో పవర్ బోర్ ప్రారంభోత్సవం చేసిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్


**హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 10:** అంబర్ పేట్ డివిజన్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, సహాయ సహకారాలతో అంబర్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా నీళ్లకి ఇబ్బంది పడుతున్నటువంటి విషయాన్ని స్థానికులు మరియు కార్పొరేటర్ ద్వారా తెలుసుకొని సొంత సిడిపి నిధులు మంజూరు చేసి పవర్ బోర్ ఏర్పాటు చేయించడం జరిగిందని తెలియజేశారు., సోమవారం ప్రేమ్ నగర్ లో స్థానిక బస్తి ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పాక నర్సింగ్ ఆధ్వర్యంలో అంబర్పేట్ కార్పొరేటర్, ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత జలమండలి అధికారులు ఏఈ ప్రదీప్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్లు నరసింహ, ఎస్ ఎఫ్ ఏ లు పాష, శ్రీనివాస్,భాస్కర్,ప్రణయ్ మరియు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకులు,మైనార్టీ నాయకులు,స్థానిక బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## శ్రీ రమ లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, ఉప్పల్‌పల్లె వెలుగు ఫిబ్రవరి 10:** రామంతాపూర్ శ్రీనివాసపురం లోని శ్రీ రమ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసి దేవాలయ కమిటీ (ధర్మకర్తలకు ) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆలయ ట్రస్టీ ఛైర్మన్ కంది ఆగి రెడ్డి ,సభ్యులుగా నాగారం శ్రీనివాస్ చారి,సంపత్ ,వేం యాకుబ్ రెడ్డి,చేవెళ్ల మల్లయ్య కురుమ,నాగరాజ్ ,శ్రీవాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆంజనేయులు,కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్ ,విజయ్ కుమార్,పేట మురళి ముదిరాజ్ ,మార్తం ఉపేందర్ రెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్. బాబు,సాగ శ్రీధర్. సతీష్ గౌడ్. ధర్మేంద్ర నాయక్. రాఘ వేందర్. వాసు నాయక్. బిళ్ళకంటి యాదయ్య, మల్లేష్, రఘు, ప్రకేష్ , కిషోర్, భాను, నాగ చారీ,భాస్కర్, చోట, పాషా,సంజీవ్, చైతన్య,శివ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టులో కేటీఆర్ పిటిషన్... విచారణ వాయిదా!




కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్ ను సుప్రీంకోర్టు ఈరోజు విచారించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్ పై నిర?యం తీసుకోవడంలో అసెంబ్లీ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, బండ్ల క ృష?మోహన్ రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, మహిపాల్ రెడ్డి, ఎం.సంజయ్ కుమార్ లను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఈ సందరరేగా తన వాదనలు వినిపిస్తూ... స్పీకర్ నుంచి మరింత సమాచారం తీసుకోవడానికి కొంత సమయం కావాలని కోరారు. స్పీకర్ తో చర్చించి కోర్టుకు వివరాలను అందిస్తామని చెప్పారు. ఈ సందరరేగా ధర్మాసనం స్పందిస్తూ... ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని, ఇంకెంత గడువు కావాలని ప్రశ్నించింది. అయితే, ముకుల్ రోహత్గి విన్నపంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

# పాణ్యం మండలం సమస్యలపై పోరుబాట సాగిద్దాం

## విద్యార్థి,ప్రజా సంఘాలు.!



**నంద్యాల జిల్లా:– పాణ్యం ప్రతినిధి :–ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** పాణ్యం మండలంలోని విద్యారంగ , ప్రజా , రైతుల సమస్యలు పరిష్కారానికై వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు పాణ్యంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండు దగ్గర వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 48వ గంటల నిరాహార దీక్ష.ఈ దీక్షలలో సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివక ృష? యాదవ్ , సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ఉమ్మడి జిల్లాల సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ , ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి , ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి ధోని రాజుయాదవ్ , వికలాంగల సంక్షేమ సంఘం నాయకులు రవీంద్ర నాయక్ , వనం రాజు , ఎన్ఎస్యూఐ పాణ్యం మండల అధ్యక్షులు బత్తిని ప్రతాప్,ఆటో యూనియన్, మండలం నాయకుడు ఎన్.నాగరాజు దీక్షలలో కూర్చున్నారు.!

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి






**-ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి విధులు నిర్వహించండి**

**-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 310 దరఖాస్తులు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి**

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11. పల్లె వెలుగు :**ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక ద ృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సుండిపెంట ఐటిడిఎ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజలు, చెంచు గిరిజనుల నుండి వినతులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శివప్రసాద్, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి సానుకూల ద ృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. మండల స్థాయి అధికారులు సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రతి పారామీటర్ లో గ్రామస్థాయి అధికారులతో పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న పింఛన్ల పంపిణీ, రీ సర్వే, మ్యుటేషన్ దరఖాస్తుల క్లియరెన్స్ తదితర అన్ని పనులు ఆర్టిజిఎస్ ద్వారా ప్రభుత్వం పరిశీలిస్తోందని... అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ సూచనలను క్షుణ?ంగా అధ్యయనం చేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులు, రీ సర్వే ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆషామాషీగా క్లియర్ చేస్తే ఒప్పుకునేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా 1500 మంది ఉద్యోగులు ఎంప్లాయిస్ హెూల్డ్ డేటాలో తక్షణమే నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా పనులు ప్రారంభించి పెండింగ్ లో ఉన్న రహదారి గుంతలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ అభివ ృద్ధి కార్యాచరణ ప్రణాళిక, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణాలకు అవసరమైన భూములు గుర్తించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అసంఘటిత కార్మికులను ఈ – శ్రామ్ పోర్టల్ లో నమోదు చేసే ప్రక్రియను సంబందించిన అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 310 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



# గీత కులాల మద్యం షాపు ల లాటరీ విజయవంతం





**నంద్యాల జిల్లా బ్యూరో :–ఫిబ్రవరి 10 పల్లె వెలుగు )** ప్రభుత్వం నంద్యాల జిల్లా లో గీత కులాల కు కేటాయించిన 11 మద్యం షాపులు (5 మున్సిపాలిటీ లు నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, డోన్ మరియు ఆత్మకూరు., 6 మండలాలు, జూపాడు బంగ్లా, పగిద్యాల, డోన్ రూరల్, ఉయ్యాలవాడ, కొత్తపల్లి మరియు పాములపాడు ) కు కలెక్టర్ కార్యాలయం లో ని వి.సి. హాల్ నందు కలెక్టర్ ఆదేశాల మేరకు నంద్యాల – ఆర్డిఓ పర్యవేక్షణలో మరియు నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్ అధికారి రవి కుమార్ వారి సమక్షంలో లాటరీ తీయడం జరిగింది...ఈ కార్యక్రమానికి ప్రత్యేక పరిశీలకులగా ఏ.సి, ఎనోర్స్మెంట్, కర్నూలు హనుమంతు రావు హాజరు అయ్యారు...ఈ లాటరీ ప్రక్రియ లో విజయవంతం గా 11 షాపు ల కు 11 మందిని ఎంపిక చేయడం జరిగింది...మరో ఇద్దరు రిజర్వుడ్ ఆర్–1 ఆర్–2 అభ్యర్థులు ఒక్కొక షాపుకు కూడా ఎంపిక చేశారు...విజయవంతమైన అప్లికేంట్స్ కి ప్రొవిజనల్ లైసెన్స్ అక్కడే జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్ అధికారి రవికుమార్ వారు ఇవ్వడం జరిగింది...

# 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత ఆల్బెండజోల్ మాత్రలను మింగించండి



**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా**

**శ్రీశైలం.ఫిబ్రవరి 10.పల్లె వెలుగు** మనం ఆనందంగా ఉండాలంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ సందరాన్నీ పురస్కరించుకొని సుండిపెంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల మనకు ఎన్నో సమస్యలు శరీరంలో ఉత్పన్న మౌతాయని కావున చేతులను, గోర్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నులిపురుగులు మన కడుపులోనే ఉంటూ మనం తినే ఆహారాన్ని అవి తింటాయని తద్వారా మనకు ఆహారం ద్వారా అందవలసిన బలాన్ని అవి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మన శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల శరీరం లో జీర? సమస్యలు రక్తహీనత నీరసం కలుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని 1950 ప్రభుత్వ పాఠశాలలు, 147 జూనియర్ కళాశాలలో చదువుతున్న 4,29,000 మంది విద్యార్థులందరి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి రక్తహీనతను అధిగమించాలన్నారు. ఈరోజు మిస్సయిన విద్యార్థులకు ఈనెల 17వ తేదీ మాప్ అప్ రౌండ్ లో కచ్చితంగా నులి పురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, మెడికల్ అధికారులు, హై స్కూలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## మహాకుంభమేళాలో తలుక్కుమన్న అభినవ మోనాలిసా



**మంత్రాలయం ఫిబ్రవరి10 పల్లె వెలుగు (ప్రతినిధి)** తన ఆకర్షణీయమైన కళ్ళతో మొన్నటి మొన్న జరిగిన మహాకుంభమేలో పూసలు అమ్ముతూ తన ఆకర్షణీయ మైన కళ్ళతో ఓవర్ నైట్ స్టారుగా మారి తళుక్కుమన్న మోనాలిసా సినిమాల్లో ఎంట్రీకి సిద్ధమైంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మెరిసే కళ్ళు, పూసలదండలు, ముక్కుపుడక, లైట్ గ్రీన్ చుడిదార్లో ఆమె చాలా అందంగా మారి తన కొత్త ప్రయాణం ప్రారంభమైందని, తనను ఇక్కడి వరకు తీసుకొచ్చిన అందరికీ ధన్యవాదాలు అంటూ ఆమె ఆఫోటోకు క్యాప్షన్ ఇచ్చింది.

## ఎన్నటికీ వీడనిది రుణానుబంధం




**మంత్రాలయం ఫిబ్రవరి 10 పల్లె వెలుగు (ప్రతినిధి)** పువ్వు తొడిమనుండి విడిపోతుంది, పండు చెట్టునుండి రాలి పోతుంది, కానీ ఎన్ని కష్టాలు ఎదురైనా తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను విడిచిపెట్టరు అని మహాభారతం చెబుతోంది. పిల్లలపై తల్లిదండ్రులకున్న అనుబంధం ఎలాంటిదో క ృష?ని ఎడబాటును భరించలేని యశోదానందుల హ ృదయావేదనను ఒక్కసారి తెలుసుకుంటే అర్థం అవుతుంది. శ్రీక ృష?డు మధురకు వెళ్ళినప్పుడు ఆఎడబాటును సహించలేక తల్లి యశోద దుఃఖసాగరంలో మునిగి పోయింది.దుఃఖంతో కుమిలిపోతున్న యశోదను చూసి నందుడు కూడా కన్నయ్య లేకుండా మేము బ్రతకలేం అని కన్నీరు మున్నీరు కాసాగాడు. అలాగే శ్రీక ృష?డు కూడా తల్లిదండ్రులను వదిలి మధురకు వచ్చినప్పుడు అవ్యక్తావేధనతోయశోదమ్మను తలచుకుంటూ ఉద్ధవునితో, ఉద్ధవా నాకన్నయ్య భోజనం చేస్తే గానీ నేను పచ్చి మంచినీళ్ళైనా ముట్టను" అని మొండి పట్టుదలతో కూర్చొనే నాతల్లి యశోదమ్మను నేను మరువ లేకున్నాను అని చెబుతూ క ృష?డు విలపించ సాగాడు. కంసుని చెరసాలనుండి దేవకీ వసుదేవులను విడిపించిన తరువాత బలరామక ృష?లు వారికి పాదాభివందనాలు చేసి, వారి పట్ల క ృతజ్ఞతా భావాన్ని ఇలా వ్యక్తపరిచారు.. మాకు నిన్నాళ్ళు లేదయ్యె మరియు వినుడు నిఖిల పురుషార్థ హేతువై నెగడుచున్న మేనికెవ్వార లాధ్యులు మీరు కారె ఆఎళీళీణం దీర్ప నూరేండ్లకైన జరుగదు. అమ్మా! నాన్నా! మేము ఇన్నాళ్ళూ మీ ప్రేమ ఆప్యాయతలను పొందే అద ృష్టానికి అనోచుకోలేదు. ధర్మార్థ కామ మోక్షాలనే పురుషార్థాలు సాధించడానికి అవసరమైన ఈ దేహాన్ని ప్రసాదించిన వారు మీరు. అలాంటి దుర్లభమైన మానవదేహాన్ని ఇచ్చిన మీ ఎళీళీణం తీర్చడానికి మాకు నూరేళ్ళైనా సాధ్యం కాదు. బలరామక ృష?లు పలికిన మాటలవల్ల తల్లితండ్రుల స్థానం ఎంతటి మహెూన్నతం అయినదో మనం అర్థం చేసుకోవచ్చు. నిరంతరం తల్లిదండ్రులు మన చెంత ఉండడం వల్ల వారి విలువ ఏమిటో మనం గుర్తించ లేకపోతున్నాం. అందువల్ల వారిపట్ల నిర్లక్ష్య వైఖరినీ, నిర్దాక్షిణ్యాన్నీ చూపుతున్నాం. తల్లిదండ్రులే ఇలలో ప్రత్యక్ష దైవాలనీ, వారి ఎళీళీణం ఎన్ని జన్మలైనా తీర్చలేనిదనీ నిరూపించిన వినాయకుడు, శ్రీక ృష?డి జీవితాలు మనకు ఆదర్శం కావాలి! సర్వం శ్రీక ృష?ర్పణమస్తు లోకా సమస్తా సుఖినోభవన్తు!

## వివాహా నిచ్చయ తాంబూల కార్యక్రమానికి హాజరైన ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11.పల్లె వెలుగు** :నంద్యాల స్థానిక 41 వ వార్డు కు చెందిన టిడిపి నాయకులు బొజ్జ శ్రీరాములు (దేవి టీ స్టాల్) వారి ఆహ్వానం మేరకు నంద్యాల ప్రథమనంది దేవస్థానం లో ఉన్న వైఎస్ఆర్ కళ్యాణమండపం నందు జరిగిన నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులు హేమలత , రాఘవేంద్ర లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుజ్జి , విజేయుడు , కామిని మల్లికార్జున , బద్రిశెట్టి రవి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీవో కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్

### జాతీయ రహదారి రోడ్డు భద్రత మహెూత్సవం సందర్భంగా కంటి పరీక్షలు

**ఆదోని ప్రతినిధి, పల్లె వెలుగు :జనవరి 10.02.2025** జాతీయ రహదారి రోడ్డు భద్రత మహెూత్సవం సందరరేగా కంటి పరీక్షలు కర్నూల్ నుండి మదర్ థెరిసా ఇంటిగ్రీటి నేషనల్ డెలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యక్రమంలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.. సోమవారం ఉదయం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి అధ్యక్షతన ఆర్టీఓ నాగేంద్ర సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైద్యులు ఆర్టీఓ నాగేంద్ర కు కంటి పరీక్షలు నిర్వహించిన తరువాత కార్యక్రమని ప్రారంభించారు.. అనంతరం ఆర్టీఓ సిబ్బంది కి కంటి పరీక్షలు, ఇ సి జి,బీపీ,షూగర్. తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ సందరరేగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి మాట్లాడుతూ ఈ విధంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన ఆస్పత్రికి అదే విధంగా మదర్ థెరిసా ఇంటిగ్రీటి నేషనల్ డెలప్మెంట్ సొసైటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలుతెలిపారు..ఇలాంటికార్యక్రమాలనుప్రజాలందురూసద్వినియోగం చేసుకో వాలన్నారు.



# ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 10 .పల్లె వెలుగు) నంద్యాల టౌన్ 15 వ వార్డులోని ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ భూమి పూజ కు గుడి కమిటీ వారి ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. అనంతరం పూజారులు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి గుడి పునర్నిర్మానంలో భాగంగా ఈరోజు 15 వ వార్డు నందు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆంజ నేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డ్ ఇంచార్జ్ ఎబినేజర్ , నాగేశ్వరరావు , కౌన్సిలర్ నాగార్జున , షేక్ మున్నా , దేరెడ్డి శివనాగిరెడ్డి , అడ్వకేట్ బాబురావు , బద్రిశెట్టి రవి ,రాజు , కరీం , ఉప్పరి సురేష్ కుమార్ , డాక్టర్ సంజీవ , గోపాలక ృష? , వేద సాయి , స్వాములు ,అడ్వకేట్ ఖలీల్ , పూల మహ బూబ్ బాషా , ప్రభాకర్ , కుంద ప్రసాద్ , శివ నాగిరెడ్డి , గని , శ్రీకాంత్ , దేవా మరియు ఆంజ నేయ స్వామి టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు బాలయ్య , పివి రామన్, ఈసుబ్బయ్య , వైస్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ , పి నాగరాజు , సెక్రెటరీ. కే నాగరాజు , కోశాధికారి మురళి , ఈసీ మెంబర్ భాస్కర్ రావు , రాజశేఖర్ , శంకర్రావు , మణికంఠ జాయింట్ సెక్రెటరీ భరత్ , పవన్ కుమార్ పాల్గొన్నారు.



# నేడు జాతీయ నులి పురుగుల దినోత్సవం



పల్లె వెలుగు) ఫిబ్రవరి 10 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ సునీత మాట్లాడుతూ పరిసరాల్లో ప్రజలు బహిరూమికి వెళ్లినప్పుడు, నులిపురుగులు ఏర్పడి, పిల్లలు ఆడుకునేటప్పుడు చేతులు తాకడం ద్వారా అవి శరీరంలోకి వెళ్ళి, అనారోగ్య సమస్యలు నెలకొని ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మాత్రలు వాడడం వల్ల నులిపురుగులు నశించి ఆరోగ్యవంతులుగా తయారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, బాబు,సుబాన్, మహేష్, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.

# బాలఅకాడమీ పాఠశాల విద్యార్థుల పోలియో అవగాహన ర్యాలీ






నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 10 ..పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ వారు రోటరీ క్లబ్ నంద్యాల వారి ఆధ్వర్యంలో సోమవారం పోలియో అవగాహన కార్యక్రమము 300 మంది విద్యార్థులతో ర్యాలీ స్థానిక మున్సిపల్ ఆఫీసు నుండి సంజీవ్ నగర్ మీదుగా శ్రీనివాస్ సెంటర్ వరకు చేయ దం జరిగింది.ఈ ర్యాలీలో బాల అకాడమీ పాఠశాల ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ ఎం. సి. కొండయ్య ఎన్.సి. మోహన్ రెడ్డి (రోటరీ క్లబ్ ప్రెసిడెంట్) ఎ.బాలక ృష? (ప్రధాన కార్యదర్శి) ఎ.శ్రీరామమూర్తి (మాజీ గవర్నర్) కైలాసనాథరెడ్డి మాలపాటి. రాజశేఖర్, ప్రసాద్ రెడ్డి నాగరాజురావు, తిమ్మారెడ్డి (రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల) పాల్గొని మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన శరీరాన్ని నాశనం చేసే హక్కు ఎవరిని లేదని అయితే పోలియో వైరస్ చిన్నతనంలోనే శరీరంలోకి ప్రవేశించి శాశ్వత వికలాంగులుగా చేస్తున్నది అందు వలన ఈ భయంకరమైన పోలియో వైరస్ అరికట్టడానికి ప్రపంచ దేశాలన్నీ ఒకే త్రాటి మీదికి వచ్చి ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీన ప్రపంచ పోలియో దినోత్సవంగా పాటిం చడం జరుగుతున్నది ఇందులో భాగంగా ఈరోజు ఈ ర్యాలీని చేస్తున్నామని కలుషితమైన ఆహార పదార్థాలను తినడం వల్లనే ఈ వైరస్ వస్తుందని కావున కల్పిత ఆహార పదార్థాలను నివారించాలని రెండు సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు లేదా వ్యాక్సిన్ వేయించాలని మనమంద రము కలిసి మన దేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చాలని తెలియజేశారు.ఈ ర్యాలీ కార్యక్రమం చక్కగా జరగడానికి సహకరించిన నంద్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ వారికి వారి సిబ్బందికి మరియు పెద్దలకు బాల అకాడమీ పాఠ శాల ఫౌండర్ ఎం.సి. కొండయ్య కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.







# ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నాగరాముడు ఎన్నిక



నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 10పల్లె వెలుగు) ఈ నెల 6,7,8 9,తేదీల్లో శ్రీకాకుళం లో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నాగరాముడు ఎన్నిక కావడం జరిగింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నాగరాముడు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మరియు పలువురు ప్రజా సంఘాల నేతలు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏఐవైఎఫ్ అధ్యక్షునిగా పనిచేసి, జిల్లా విభజన అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏఐవైఎఫ్ కు ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సమస్యల పట్ల అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కన్నా వ్యతిరేకంగా కడప స్టీల్ ప్లాంట్ ను ప్రారంభించాలని అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని, ఉద్యోగాలు ఇవని పక్షన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అయిదు వేల రూపాయలు ఇవ్వాలని అనునిత్యం పోరాటాలు కొనసాగించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే శ్రీకాకుళంలో 6 7 8,9, తేదీల్లో జరిగినటువంటి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మహాసభ చేసిన తీర్మానాలపైన, భవిష్యత్తు పోరాటాల పైన ఏఐవైఎఫ్ గా రానున్న రోజుల్లో ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తామని వారు తెలిపారు.

# బోజ్జా వారి వివాహ నిచ్చయ తాంబూల కార్యక్రమానికి హాజరైన ఎన్ఎండి ఫయాజ్





నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 10పల్లె వెలుగు నంద్యాల స్థానిక 41 వ వార్డు కు చెందిన టిడిపి నాయకులు బొజ్జ శ్రీరాములు (దేవి టీ స్టాల్) వారి ఆహ్వానం మేరకు నంద్యాల ప్రధమనంది దేవస్థానం లో ఉన్న వైఎస్ఆర్ కళ్యాణమండపం నందు జరిగిన నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులు హేమలత , రాఘవేంద్ర లను ఆశీర్వదించిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారు .. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుజ్జి , విజేయుడు , కామిని మల్లికార్జున , బద్రిశెట్టి రవి , సుధాకర్ పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్ లో 40 వేల విలువచేసే టెనెక్టేప్లేజ్ ఇంజెక్షన్.

## అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వ వైద్య అధికారి సూపర్డెంట్ ఏ.రాయుడు.

ఆత్మకూరు ప్రతినిధిబీ- ఫిబ్రవరి 10 పల్లె వెలుగు గుండెపోటును నివారించడానికి 40 వేల రూపాయల విలువ చేసే టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్ ఎన్డీఏ ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోనికి తీసుకొని వచ్చారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్ అందుబాటులో ఉంటుందని హాస్పిటల్ సూపర్డెంట్ ప్రభుత్వ వైద్యాధికారి ఏ.రాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాతినొప్పి, ఆయాసం, స్పృహ కోల్పోవడం, గుండెదడ వంటి లక్షణాలున్న రోగులకు ఈసీజీ పరీక్ష ద్వారా గుండెపోటును గుర్తించి అత్యవసర ఇంజెక్షన్ టెనెక్టెప్లేజ్ ను ఇచ్చి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.45 సంవత్సరాల పైబడిన పురుషులకు, 55 సంవత్సరాలు పైబడిన స్త్రీలకు గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మద్యం సేవించేవారు గుండెపోటు కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒత్తిడి లేని జీవితం ఆరోగ్యకరంగా కొనసాగించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ షౌకత్ ఖాదర్,డాక్టర్ కె. కవిత, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పి.పి కుంట గుడిసెలను తొలగింపు పై ఎమ్మెల్యే కసరత్తు బాధాకరం






## పేదలకు అండగా నిలవాల్సిన బద్వేలు ఎమ్మెల్యే పేదలపై కన్నెర చేయడం సమంజసమా! సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్

బద్వేల్ ఫిబ్రవరి 10 పల్లె వెలుగు బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల కేంద్రంలోని పిపి కుంట వద్ద ఇండ్లు లేని నిరుపేదలుసంవత్సర కాలంగా చిన్నపాటి గుడిసెలు రూములు కట్టుకొని జీవనం సాగిస్తుంటే వాటిని తొలగించాలని మొన్న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధా మాట్లాడడం సరికాదని ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ...పేదల పక్షాన అండగా నిలబడాల్సిన ఈ నియోజకవర్గ శాసనసభ్యురాలు పేదల గుడిసెలను తొలగిం చండి అని తీర్మానం చేయించడం ఎంత వరకు సమంజసం అని ప్రతి పేదవాడికి కూడు గుడు కల్పించాల్సిన ప్రభుత్వాలు కల్పించకపోవడంతో గత వైసిపి ప్రభుత్వం హయాంలోని పీ పీ కుంట వద్ద మండలంలోని నిరుపేదలు ఐక్యమై ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని చిమ్మ చీకట్లో రోడ్డు లేక త్రాగడానికి నీరు లేక పోయినప్పటికీ గత ఏడాది కాలంగా జీవనం సాగిస్తున్నారు అలాంటి వారికి అండగా నిలబడి న్యాయం చేయాల్సిన శాసన సభ్యురాలు నిలబడలేదని కారణం ఏమంటే ఈ గోపవరం మండలంలో ఉన్న వైసీపీ నాయకులకు స్థలాన్ని కట్టబెట్టాలని ఉద్దేశం తోనే ఇలాంటి నిర?యాలు చేయించారని ఆయన అన్నారు గోపవరం మండల ప్రజలు తో ఓటు వేయించుకుని శాసన సభ్యురాలుగా ఎన్నికై ఆ ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి వైసీపీ నాయకుల మాటలు విని అధికారులు కూడా తప్పుదోవ పట్టించారని ఇప్పటికైనా ఎమ్మెల్యే కి ఏమాత్రం ఈ ప్రజలపై సానుభూతి ఉంటే అండగా నిలబడి ఇంటి పట్టాలు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వాలని ఆయన కోరారు పేదల భూ పోరాటాల జోలికి ఎవరొచ్చినా సహించబోమని తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి.వి రమణ, పడిగే వెంకటరమణ పెంచలయ్య ఇమ్మానియేల్ మండల నాయకులు ఖాదర్ బాషా ,వెంకటయ్య ఓబులేసు గురయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ రాజేష్ బాల ఓబులేష్ లక్ష్మయ్య నరసింహ శివ సుబ్బరాయుడు సుప్రజ రమాదేవి పాల్గొన్నారు.

# భగవత్ వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



జూపాడు బంగ్లా ఫిబ్రవరి 10 పల్లె వెలుగు మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో వాల్మీకి సేవా సంఘం, తంగడంచ వారి ఆధ్వర్యంలో భగవత్ వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోన్నత కార్యక్రమానికి గ్రామ ప్రజలు, సంఘ పెద్దలు, భక్తులు భారీగా హాజరయ్యారు. భూమి పూజను ప్రముఖ పండితుల వేద మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణం ద్వారా గ్రామ అభివ ృద్ధికి, భక్తుల ఆధ్యాత్మిక ఉద్దీపనకు విశేషమైన అవకాశం లభించనుంది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి వారు రచించిన రామాయణం సనాతన ధర్మానికి మార్గదర్శకంగా నిలిచిందని, వారి సేవలను స్మరించేందుకు ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం గొప్ప విషయం అని తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివ ృద్ధికి గ్రామ ప్రజలు, దాతలు, భక్తులు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక వాల్మీకి బోయ తెగ వారు శ్రీనివాసులు, గుర్రం బండి శ్రీనివాసులు, మండ్ల మల్లికార్జున, నల్లబోతుల వెంకటసుబ్బయ్య, నల్లబోతుల మద్దిలేటి హాజరై, తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతీ యువకులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం నందికొట్కూరు నియోజకవర్గం అధ్యక్షులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం కర్నూల్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుజ్జుల పూర? ప్రకాష్ నాయుడు, కర్నూల్ పట్టణం సెక్రటరీ మండ్ల చంద్ర శేఖర్, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఇనార్మేషన్ టెక్నాలజీ అధ్యక్షులు గుజ్జుల ఉపేంద్ర నాయుడు, నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుల్లయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి మీనిగ రామక ృష? పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాల్మీకి సేవా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, మిత్రులు, దాతలు అందరికీ వాల్మీకి సేవా సంఘం, తంగడంచ క ృతజ్ఞతలు తెలియజేశారు.



# నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకుని రక్తహీనతకు దూరము కావాలి





## తద్వారా రోగ నిరోధక శక్తి మెరుగు పడుతుంది పోషకాహార వినియోగాన్ని పెంచుతుంది

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక బాలికొన్నత పాఠశాలలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కార్యక్రమమును ప్రారంభించారు.

తొమ్మిదవ తరగతి విద్యార్థుతో బెంచి పై కలిసి కూర్చుని ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థులు అందరితో ఒకేసారి నులి పురుగుల నివారణ మాత్రలను వేసుకునేలా ఉత్తేజపరిచి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు బయట అమ్మే పానీ పూరీలు, నూడిల్స్, వివిధ రకాల తినుబండారాలను అస్సలు తిన కూడదు సూచించారు. వీలైనంత ఎక్కువగా ఇంటి వద్ద అమ్మ చేసిన వంటకాలనీ తినాలని అన్నారు. నులిపురుగులు ప్రమాదకరమైనవని అన్నారు. వీటివల్ల రక్తహీనతతో పాటు అనేక రకముల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. 19 సంవత్సరములు వయసులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రను వేసుకుని ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంవత్సరంలో రెండుసార్లు ఫిబ్రవరి, ఆగస్టు నెలలో ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. ఎక్కువగా ఆడపిల్లలు రక్తహీనతతో బాధపడుతూ ఉంటారని అన్నారు. రక్తహీనత వలన చదువుపై ఏకాగ్రత చూపలేరని, ఆటలలో కూడా చురుకుగా ఉండలేరని అన్నారు. ఐరన్ శాతం ఎక్కువ ఉండే ఆకుకూరలు, వేరుశెనగ ఉండలు, నువ్వుల ఉండలు వంటి ఆహారముగా తీసుకుంటే అన్ని విధాల పని చేయగలిగే శక్తి సామర్థ్యాలు కలుగుతాయని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పిల్లలుకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టరు సిహెచ్. భావన, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి.భాను నాయక్, డిఈఓ ఇ.నారాయణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి, మధ్యాహ్న భోజన పథకం కోఆర్డినేటర్లు కె.క ృషా?రావు, హెచ్.ఎం వి ఎం రాధ క ృష?, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# అనారోగ్యంతో విద్యార్థిని మృతి



**దొర్నిపాడు ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని బురారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల కంబయ్య కల్పన,దంపతుల కుమార్తె భవిత 9వ తరగతి చదువుతూ అనారోగ్యానికి గురై సోమవారం మ ృతి చెందింది భవిత అనే విద్యార్థిని దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు విద్యార్థిని మ ృత్యువాత తెలుసుకొని పాఠశాల ఉపాధ్యాయ బ ృందంతో పాటు విద్యార్థి విద్యార్థులు బురారెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని భవిత మ ృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ భవిత విద్యలో చురుకుగా ఉండి ఉన్నత శిఖరాలను చేరుకుంటుంద ను కునే వారమన్నారు జ్వరము వచ్చి అనారోగ్యంతో ఉన్న భవిత సెలైతో పరీక్ష కేంద్రానికి వచ్చి పరీక్షలు రాసిందన్నారు విద్యార్థిని భవిత మ ృతి బాధాకరమని ఆయన అన్నారు పాఠశాల తరపున భవిత కుటుంబానికి తమవంతుగా 10,000 ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగవరం క ృషా?రెడ్డి శంకర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాఠశాల ఉపాధ్యాయ బ ృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి





## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి,10 పల్లె వెలుగు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..లివెంపల్లి మండలం, టి. వెలమవారి పల్లి గ్రామానికి చెందిన పి. ఓబుల్ రాముడు తన కుమారుడు పెన్నా నదిలో కొట్టుకుపోయాయి మరణించారని తమకు ఆర్థిక సహాయం మంజూరు చేయసలని అభ్యర్తించారు. వెంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన వెన్నపూస విగ్నేశ్వర్ రెడ్డి మల్లెపల్లి గ్రామానికి ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేయాలని కోరారు. కాశీనాయన మండలం సావిశెట్టిపల్లి గ్రామానికి చెందిన వీరపు సాంబ శివుడు తన భూమికి సంబంధించి కోర్టు ఆర్డరు ప్రకారం రిపోర్ట్ పంపేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఎస్డీసిలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన బడి ముద్దు అవతలి బడి వద్దు

## ప్రస్తుత పాఠశాలలోనే విద్యార్థులకు విద్యాభ్యాసం కొనసాగాలి.

## స్కూల్ కమిటీ చైర్మన్ కోలాకాని రత్నం



**మద్రిపాడు ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** : విలీనం పేరుతో తమ ప్రాంత పిల్లలను కిలోమీటర్ దూరం ఉండే పాఠశాలకు పంపలేమని పెగళ్లపాడు ఎస్ సి కాలనీ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు స్కూల్ కమిటీ చైర్మన్ కోలాకాని రత్నం తెలియచేసారు. మండలం లోని పెగళ్లపాడు ఎస్ సి కాలనీ లోని ప్రాథమిక పాఠశాల లో సుమారు 40 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 3,4,5 తరగతుల విద్యార్థులను పెగళ్లపాడు మెయిన్ పాఠశాలలో విలీనం చేస్తున్నారని గ్రామస్థులకు తెలిసింది. దీంతో వారు తమ నిరసనలు తెలిపారు. తమ కాలనీ ఏర్పడి దాదాపు 40 సంవత్సరాల నుండి పాఠశాల తమకి అందుబాటులో ఉందని కూలి నాలి చేసుకునే తాము పొద్దునే పిల్లల్ని రెడీ చేసి పనులకు వెళ్తే బడికి వారి వెళ్ళేవారని చెప్పారు. ఇప్పుడు విలీనం అంటూ పాఠశాలలకు పంపించాల్సి వస్తే అది తమ ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో ఉందని ఆ మార్గంలో నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయని, కాలువ గట్ల పొలాల చుట్టూ తిరిగి వెళ్లాల్సి ఉంటుందని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. తమ ప్రాంతంలోని పాఠశాలను విలీనం చేయకుండా విద్యార్థులను అక్కడే కొనసాగించాలని తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీచర్ల కొరత ఉండడంతో ఒకటి రెండు తరగతులు కూడా మూతపడతాయని తద్వారా విద్యార్థులకు విద్యను దూరం చేయొద్దని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గీత కులాలకు లాటరీ పద్ధతిలో మద్యం షాపులకు కేటాయింపు





## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప- చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,10 పల్లె వెలుగు** జిల్లాలో గీత కులాలకు సంబంధించి 14 మద్యం షాపులకు లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్ నందు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కులాలకు లాటరీ పద్ధతిలో 14 మద్యం షాపులు కేటాయింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తొలుత జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లాటరీ ప్రక్రియను ప్రారంభించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ 2024-2026 సంవత్సరం కు గీత కులాల కు సంబంధించి మద్యం షాపులకు లాటరీ ద్వారా పారదర్శక కేటాయింపు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలోనే జిల్లాలో గీత కులాల కు సంబంధించి ఈడీగ, గౌడ్, గౌండ్ల, గౌడ నాలుగు కులాలకు మద్యం షాపుల కేటాయింపుకు లాటరీ పద్ధతి ద్వారా కులాలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో గీత కులాలకు సంబంధించి 14 మద్యం షాపులకు సంబంధించి 162 దరకాస్తులు రాగా వాటిని లాటరీ పద్ధతిలో ఎంపిక అయిన వ్యక్తులకు పకడ్బందీగా, పారదర్శకంగా మద్యం షాపులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందులో కడప కు - గరిశపాటి శౌరి కిషోర్, ప్రొద్దుటూరు కి ు పులి రమేష్, పులివెందులకు ు ఇ. రాధ దేవి, మైదుకూరుకి గజ్జల శివ రామ క ృష?, బద్వేలుకి ు గరిశపాటి నేతాజీ, ఎర్రగుంట్ల మండలం కు ుబట్టల లక్ష్మీనారాయణ, ప్రొద్దుటూరు కు ు గజ్జల సురేంద్ర, జమ్మలమడుగు మండలంకి ు దరకాస్తులు అందలేదు, కడప కు నందిమండలం నాగార్జున గౌడ్, పులివెందుల కు కంపరాజు కొండయ్య , మైదుకూరు కు నిధిగంటి మధుసూధన్ రావు, పులివెందుల కు కదిరిసాని నారాయణ స్వామి, ఎర్రగుంట్ల కు ఈడీగ వినోద్ కుమార్ గౌడ్, కడపకు దేగని సుబ్బారావు ఉప కులాలకు సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా 14 మద్యం షాపులకు కేటాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ లాటరీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ జయరాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవి కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ వినోద్ కుమార్ నాయక్, .సి.ఐ. క ృష? కుమార్, ఆ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమస్య ఏదైనా పరిష్కాం చూపిస్తాం

## -తహసిల్దారు ఉమారాణి

**కొత్తపల్లి: పల్లె వెలుగు** గ్రామాలలో సమస్య ఏదైనా వాటికి వెనువెంటనే పరిష్కారం చూపి స్తామని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పీజేఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు, రైతుల సమస్యలు ఏమైనా సరే అధికారులకు తెలపాలన్నారు. అర్జీల రూపంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కారం చేస్తామన్నారు.పీజేఆర్ఎస్లో భాగంగా 3 రైతులు ఆన్లైన్ పాస్పుస్తకాలకోసం వినతులు పెట్టుకున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కారం చేయాలని వీఆర్వోలను ఆదేశించామన్నారు.

# సమస్య ఏదైనా పరిష్కాం చూపిస్తాం

## -తహసిల్దారు ఉమారాణి

**కొత్తపల్లి:పల్లె వెలుగు** గ్రామాలలో సమస్య ఏదైనా వాటికి వెనువెంటనే పరిష్కారం చూపిస్తా మని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పీజేఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు, రైతుల సమస్యలు ఏమైనా సరే అధికారులకు తెలపాలన్నారు. అర్జీల రూపంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కారం చేస్తామన్నారు.పీజేఆర్ఎస్లో భాగంగా 3 రైతులు ఆన్లైన్ పాస్పుస్తకాలకోసం వినతులు పెట్టుకున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కారం చేయాలని వీఆర్వోలను ఆదేశించామన్నారు.

# వినుకొండకు లెదర్ పార్క్..

## - స్థల పరిశీలన చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10పల్లె వెలుగు** మల్టీ నేషనల్ కంపెనీలతో వినుకొండకు లెదర్ పార్క్ రాబోతుంది. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద సర్వేనెంబర్1లో 98.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించగా భూమిని చదును చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సోమవారం స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. రీబోక్,పుమా, నైక్ వంటి పలు లెదర్ కంపెనీలు వినుకొండకు రాబోతున్నాయని, దీనివలన నియోజకవర్గంలో 20 నుండి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూస్తాం.

## ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎం. నాగేంద్రబాబు



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** వేసవి లో మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ఎం. నాగేంద్రబాబు అన్నారు. ఆయన నంది పత్రికతో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయా తాగునీటి సమస్యపై ఆయన మాట్లాడారు. **ప్రశ్న:** మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. **జవాబు** :18 గ్రామాలు ఉన్నాయి. **ప్రశ్న:** మండలంలో ఎన్ని ఓవర్ హెడ్ ట్యాంకులు ఎన్ని డైరెక్ట్ పంపింగ్ స్కీములు ఉన్నాయి. **జవాబు** : 38 ఓవర్ హెడ్ ట్యాంకులు, 7 డైరెక్ట్ పంపింగ్ స్కీంలున్నాయి. **ప్రశ్న:** మండలంలో చేతి బోర్లు ఎన్ని ఉన్నాయి. ఎన్ని పని చేస్తున్నాయి. **జవాబు:** మండలంలో299 చేతి బోర్లు ఉన్నాయి. అందులో279 పనిచేస్తున్నాయి. **ప్రశ్న** : వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడే గ్రామాలు ముందుగా గుర్తించారా. **జవాబు** : నీటి సమస్య ఏర్పడే గ్రామాలు లేవు **ప్రశ్న** : ఒకవేళ తాగునీటి సమస్యలు ఏర్పడితే ఎలాంటి చర్యలు తీసుకుంటారు. **జవాబు** : ఐరింగ్ ద్వారా గాని, ట్యాంకర్ల ద్వారా సప్లై చేస్తాం.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి





## అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** ప్రజల నుండి వచ్చే వినతుల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 12 మంది, మరో 47 మంది వినతులు ద్వారా సమస్యలను విన్నవించారని అదనపు కమిషనర్ తెలిపారు. రైల్వే స్టేషన్ సమీపంలోని ట్యాక్సీ స్టాండ్ వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం వలన అదే జీవనంగా గడుపుతున్న ట్యాక్సీవాలా లకు ఇబ్బంది అవుతుందని పునఃపరిశీలించాలని కార్పొరేటర్లు నరసింహా చారి, నరేంద్రలు కోరారు. కపిలతీర్థం నుండి నీరు ప్రవహించే కాలువకు అడుగుభాగం కాంక్రీట్ వేయడం వలన నీరు ఇంకడం లేదను పరిశీలించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కొరకు డబ్బులు కట్టామని ఇల్లు ఇవ్వలేదని మా డబ్బులు తిరిగి ఇవ్వాలని, సుందయ్య నగర్ లో కుక్కల బెడద పరిష్కరించాలని, మురుగునీటి కాలువ పొంగి పొర్లుతోందని, మునిసిపల్ పార్క్ నుండి వేసిన రోడ్డు నందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, కొంక చెన్నాయగుంట నందు డ్రైన్లు, సి.సి.కాలువలు ఏర్పాటు చేయాలని, మా బోర్ నందు మురుగునీరు కలుస్తున్నది పరిష్కరించాలని, అపార్ట్మెంట్ నందు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇప్పించాలని, రైతు బజార్ ముందు ఇతర వ్యాపారుల వలన ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయని పరిష్కరించాలని, గోవిందనగర్ రోడ్డులో బోర్ వేశారని ఆ ఇబ్బంది తొలగించాలని కోరారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరిక ృష?, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ. లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సేయిల్ ఆధ్వర్యంలో కడప ఉక్కు పరిశ్రమను నిర్మించాలి

**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష ప్రారంభం విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు తిరిగింతవరకు ఉద్యమిస్తామని, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ప్రదీప్ రెడ్డి, జయవర్ధన్ లు తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమకై ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల దీక్ష సోమవారం ఉదయం కలెక్టరేట్ వద్ద ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సల్లవుద్దీన్ గారు దీక్షలో కూర్చున్న వారికి పూలదండ వేసి ప్రారంభించారు. అంతకుముందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి,జయవర్ధన్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ , అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి సుబ్బమ్మ లు మాట్లాడుతూ... పునర్విభజన చట్ట ప్రకారము కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల నిరక్షానికి గురవుతుందని , విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తయినా కూడా ఉక్కు పరిశ్రమపై స్థితి గతి లేదని వారు వాపోయారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే రాయలసీమ జిల్లాలలోని అనేక వేల మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉపాధి అవకాశాలు దొరుకుతాయని కానీ అటువంటి ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేయకుండా కేవలం తమ యొక్క స్వార్ధ లాభ ప్రయోజనాల కోసం మాత్రమే శంకుస్థాపన వరకు పరిమితం అవుతూ నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు లేక రాయలసీమ జిల్లాల నుండి అనేక మంది నిరుద్యోగులు విదేశాలకు వెళ్తూ పొట్ట నింపుకుంటూ, జీవనం సాగిస్తున్నారని ఎన్నికలు ముందు మాత్రం మా ప్రభుత్వం వస్తే ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాత్రం ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడే నాయకుడే లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ మూడు ప్రదేశాలలో శంకుస్థాపనలకు పరిమితం చేస్తూ కోట్ల రూపాయల వ ృధా చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని ఏ ప్రభుత్వానికి లేదని వారు పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరు కూడా అసెంబ్లీలో కానీ, పార్లమెంటులో కానీ ఉక్కు పరిశ్రమపై నోరు మెదపలేని దుస్థితిలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలబడి వెనుకబడిన రాయలసీమ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమలు వెంటనే నిర్మించాలని లేకుంటే ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుట్టుతామని వారు హెచ్చరించారు. దీక్షల్లో అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కో కన్వీనర్ హిమ బిందు, జిల్లా కన్వీనర్ అరుణ కుమారి , యుగంధర్ రెడ్డి, వసంత్ , అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాయలసీమ కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షకు ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ కన్నేలూరు శంకర్, ఓరుగంటి నాగేంద్రబాబు, లోక్సత్తా నాయకులు క ృష?, ఆప్ కి ఆవాజ్ నాయకులు మగ్బుల్ తదితరులు మద్దతు తెలిపారు.




# విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలి



## జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** విద్యార్థులు ఇష్టముగా చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు సోమవారం భీమవరం పట్టణంలోని శ్రీపొట్టి శ్రీరాములు బాలికొన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన జాయింట్ కలెక్టర్, అనంతరం తరగతి గదులను పరిశీలించి పదవ తరగతి విద్యార్థినిలతో కొంత సమయం ముచ్చటించారు. పరీక్షలు అంటే భయము ఉండకూడదని, ఏ సబ్జెక్ట్ అయినా ఇష్టముగా చదివితే కష్టము అనిపించదన్నారు. సుమారు గంటకు పైగా విద్యార్థులతో మాట్లాడుతూ పాఠాలు ఎలా చదవాలి, ఎలా చదివితే గుర్తుంటాయి, పరీక్షలు రాసే సమయంలో పాటించాల్సిన సులభతరమైన పద్ధతులు, తదితరు అంశాలపై విద్యార్థులకు క్షుణ?ంగా అవగాహన కల్పించారు. బట్టి పట్టి చదివితే కష్టము ఆని పిస్తుందని అన్నారు. త్వరగా మర్చిపోవడం కూడా ఉంటుందని తెలిపారు. పాఠాలను అర్థం చేసుకుంటూ, ఏకాగ్రతతో చదవాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన ఏ సబ్జెక్ట్ అయినా ఒకటి నుండి పది సార్లు చదివితే పూర్తిగా అర్థము తెలుస్తుందని ఎప్పటికీ గుర్తు ఉంటుందని అన్నారు. చదివినది చూడకుండా రాయడం వలన నూరు శాతం గుర్తుంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి ర్యాంకులను సాధించాలని అన్నారు. పరీక్షలు రాసేటప్పుడు ఏటువంటి ఆందోళన లేకుండా మనసును ప్రశాంతంగా ఉంచాలన్నారు. పేపరు కొట్టివేతలు లేకుండా నీటుగా రాయాలన్నారు. రివిజన్ టెస్టులు ఎంత సులభంగా రాస్తున్నారు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు కూడా అంత సులభంగా బాగా రాసి రాష్ట్రంలో మన జిల్లా ఫస్ట్ ర్యాంకులు సాధించాలని విద్యార్థులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజనం కొరకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, మెనూ ప్రకారం పదార్థాలను వండుతున్నారా, లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులను అందరూ పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేసేలా ప్రోత్సహించాలని, అప్పుడే వారికి అవసరమైన పౌష్టికాహారం అందుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, డిఎం అండ్ హెచ్ ఓ బి.భాను నాయక్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి, ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టరు సిహెచ్. భావన, ప్రధానోపాధ్యాయులు వి.ఎం రాధ క ృష?, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## "మహి కిషోర్ ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ ముఖ్య అతిథుల ప్రశంసలు"

**పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 11:**-నంద్యాల దేవ నగర్ నందు గల మహి కిషోర్ ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం ఘనంగా జరిగినది దీనికి ముఖ్య అతిథులుగా కుమారి మంద జావళి ఆల్ఫాన్స్ %×జూా% అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గారు, ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు శ్రీ బుల్లా రాజారావు గారు అమరావతి, శ్రీ ధోని ఆల్ ఫ్రైడ్ తహసిల్దార్ గారు,డాక్టర్ డి క్రాంతి చైతన్య%వీదీదూ,వీఱ.,ఱవీ(ూఎ×మీా%) కార్డియాలిస్ట్ గారు , డాక్టర్ డి.సంజీవ్ %వీదీదూ.,మీా% గారు, శ్రీ బాయి కాటి ప్రహ్లాద రెడ్ క్యాప్ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహికిషోర్ ఫౌండేషన్ చైర్మన్ మహేశ్వరమ్మ గారు గత కొన్ని సంవత్సరాలుగా సమాజంలో తన వంతు బాధ్యతగా అక్షరం ఆసరా ఆదరణ అనే కార్యాచరణ లతో ముందుకు వెళుతున్నారు ఇలాంటి వాళ్లు సమాజానికి అవసరమని కుమారి మంద జావలి అలోన్సో గారు తెలిపారు. బుల్లా రాజారావు గారు మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు అందరూ అక్షరం భోజనాలు పంపిణీ చేయడం, ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్లడం హర్షనీయమని వీరికి తమ సహాయ సహకారాలు ఉంటాయని సభాపూర్వకంగా తెలిపారు. తహసిల్దార్ ధోని ఆల్ ఫ్రైడ్ గారు మాట్లాడుతూ ఇలాంటి స్వఛరేద కార్యక్రమాలలో పాల్గొనడం చాలా ఆనందదాయకమని వారికి శుభాశీస్సులు తెలిపారు. బాయి కాటి ప్రహ్లాద మాట్లాడుతూ పిల్లలకు చదువు, అవసరంతో ఉన్నవారికి సహాయం చేస్తున్న మహికిషర్ ఫౌండేషన్ చైర్మన్ కు సహాయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇలాంటివారు సమాజంలో వారి వంతు బాధ్యతలను నిర్వహించడం అని హర్షణీయమని వీరికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ మహేశ్వరమ్మ మాట్లాడుతూ పిల్లలకు చదువు ఇవ్వటం వల్ల మంచి సమాజం ఏర్పడుతుందని పెద్దలకు అండగా ఉండటంవల్ల వారి మనసుకు స్వాలంబన అందుతుందని, ఇలాంటి అవకాశాలకు తోడుగా ఉన్నటువంటి సపోర్టర్స్ కి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించారు.సాంస్క ృత కార్యక్రమం నిర్వహించినటువంటి పిల్లలకు బహుమతులను అందజేయడం జరిగినది.




## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు..



**వెలుగోడు ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగోడు స్థానిక ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. వారు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవడం వల్ల కడుపులో ఉన్న నులి పురుగులను నివారించవచ్చు అని తెలిపారు. విద్యార్థులను భోజనం చేసే ముందర చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

## గ్రామంలో నూతన పైప్ లైన్ ఏర్పాటు చేసిన - సర్పంచ్.



**పాములపాడు ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:**-పాములపాడు మండలంలోని, కోల్స్ ఆనందాపురం గ్రామంలో జూటూరు గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ ఆధ్వర్యంలో నాయిని.మద్దిలేటి, నాయిని.ఉపేంద్ర నూతన పైప్ లైన్ ను, కుళాయిలను వేయడం జరిగింది. ఈ సందరరేగా జూటూరు గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ, నాయకులు నాయిని.మద్దిలేటి, నాయిని.ఉపేంద్ర లు మాట్లాడుతూ వచ్చే వేసవి కాలాన్ని ద ృష్టిలో పెట్టుకొని, పాత నీటి కుళాయిల పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టి, పైప్ లైన్ లేని కాలనీలలో జెసిబి సహాయంతో నూతన పైప్ లైన్ వేసి, కొత్త కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటిని వదలడం జరిగిందన్నారు. మరియు కోల్స్ ఆనందాపురంలోని, ప్రభుత్వ పాఠశాలలలో లెట్రిన్, బాత్రూమ్స్ కూడా మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా అభ్యర్థులకు మాత్రలు పంపిణీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందరరేగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా.గంగన్న, ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగమస్తాన్, వెంకటేష్ కుమార్, కల్లు ఉసేనయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కె.సునీత రాక



**ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి 10: పల్లె వెలుగు** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సోమవారం ఏలూరు చేరుకున్నారు. ఈ సందరరేగా ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెట్రిసెల్వి మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత ను జిల్లా ఎస్పీ కె.పీ.ఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ల దాఖలు, తదితర అంశాలను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా ఎస్ కె.పీ.ఎస్ కిషోర్ లను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ కూడా వారితో పాటు వున్నారు.



# దేశవ్యాప్తంగా బోదకాలు వ్యాధి నివారణకు 111 జిల్లాల్లో మందుల పంపిణీ

**ఏపీలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రెండు మండలాల్లో కార్యక్రమం**

**ఈ ఏడాది మొదటి విడత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా**

**2030 నాటికి రాష్ట్రంలో బోదకాలు వ్యాప్తిని అరికడతామన్న రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**

**మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ నుండి వీసీలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్**

**రాష్ట్రంలో 41 వేల బోదకాలు బాధితులు- గత దశాబ్దంలో దాదాపు 200 మందికి వ్యాధి సంక్రమణ**

అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20 పల్లె వెలుగు

దేశ వ్యాప్తంగా 2030 నాటికి బోదకాలు వ్యాధి విస్తరణను అరికట్టే కార్యక్రమంలో భాగంగా నేడు 13 రాష్ట్రాల్లోని 111 జిల్లాల్లో ఈ వ్యాధి నివారణ మందుల పంపిణీని చేపట్టారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ గా పిలవబడే ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా వీడియో కాన్ఫరేన్స్ ద్వారా సోమవారంనాడు ప్రారంభించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తో పాటు అన్ని రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా దేశం ముందుకు సాగుతున్నందున 2030 నాటికి దేశంలో బోదకాలు విస్తరణను పూర్తిగా నిర్మూలించే సమిష్టి ప్రయత్నం విజయం సాధించేందుకు రాష్ట్రమంత్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో బోదకాలు వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆరోగ్య శాఖా మంత్రి హామీ ఇస్తూ... ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్ని వివరించారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి జరిగిని వీడియో కానారేన్స్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.క ృష?బాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్రీ జి.వీరపాండియన్, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే బోదకాలు నిర్మూలనకు ప్రతి ఏడాదీ ఫిబ్రవరి మరియు ఆగష్టు మాసాల్లో వ్యాధి నిరోధక మందుల సరఫరా జరుగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని విజయనగరం జిల్లా గుర్ల, పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలాల్లో మందుల పంపిణీ చేపట్టారు. రెండేళ్లలోపు చిన్నారులు, గర్భిణీలు, తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారిని మినహాయించి ఇతరులందరికీ మందులు పంపిణీ చేస్తారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వయసును బట్టి తగు మోతాదులో డిఇసి( డై ఇథైల్ కార్బామజైన్) మరియు అల్బెండజోల్ బిళ్లలను పంపిణీ చేస్తారు. ఈ మేరకు గుర్ల మండలంలో 61,015 మందికి, బలిజిపేట మండలంలో 57,875 మందికి బోదకాలు నివారణ మందుల పంపిణీ చేపట్టారు. మొత్తంగా 4,16,116 మందు బిళ్లల్ని పంపిణీ చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మొత్తం 40,877 బోదకాలు వ్యాధి గ్రస్థులున్నారు. ఈ వ్యాధి నిరోధక కార్యక్రమాల ఫలితంగా వ్యాధి విస్తరణ తగ్గుముఖం పట్టి 2014 నుండి 196 మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. ఇందులో అత్యధికంగా అవిభక్త విజయనగరం జిల్లాలో ఈ కాలంలో 77 మందికి బోదకాలు వ్యాధి సంక్రమించింది. 50 మంది వ్యాధి గ్రస్థులతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో ఉంది. కేంద్రం రూపొందించిన నియమాల మేరకు ఒక శాతం కంటే ఎక్కువ మంది ప్రజలకు బోదకాలు వ్యాపిస్తే ఆ ప్రాంతాల్లో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్నిచేపడతారు. బోదకాలు వ్యాధిపై పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ బోదకాలు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లు, కరప్రతాల్ని విడుదల చేశారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.క ృష? బాబు, కమీషనర్ జి.వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు

# నూలి పురుగు నిర్మూలన మాత్రలు పంపిణీ,



ఆత్మకూరు ఫిబ్రవరి 10 పల్లె వెలుగు విద్యార్థులు నులిపురుగులతో ఇబ్బంది పడకుండా నూలి పురుగుల నిర్మూలన మాత్రలను పంపిణీ చేయడం జరిగిందనిబైర్లూటి పీహెచ్సీ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ వేణుగోపాలు అన్నారు, సోమవారం నూలి పురుగుల నిర్మూలనలో భాగంగా బైర్లూటి ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోగల అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశామన్నారు, ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నూలి పురుగులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నులిపురుగుల వల్ల విద్యార్థులకు కడుపునొప్పి రావడం సన్నబడటం లాంటివి జరుగుతాయని అన్నారు, విద్యార్థులు సరైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికారంతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక ఆహారాన్ని అందించాలన్నారు, నులి పురుగులు ఉన్నట్లు తెలిస్తే ఆల్బెండజోల్ మాత్రలను వాడాలన్నారు, అంగన్వాడీలు ఉపాధ్యాయులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నూరి పురుగులపై అవగాహన కల్పిస్తూ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడేలా చూసి నులిపురుగులను పూర్తి నిర్మూలించేందుకు క ృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ. కుదుష్ భాష, సూపర్వైజర్, రవణమ్మ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు,

# నులి పురుగులను నివారించేందుకు అల్బెండజోల్ టాబ్లెట్





కొత్తపల్లి: పల్లె వెలుగు మనలో నులిపురుగులను నివారించేందుకు, రక్తహీనతను నివారించేందుకు అల్బెండజోల్ టాబ్లెట్లను వేసుకోవాలని వైద్యాధికారులు దీపానాగవేణి, మహమ్మద్ బేగ్, విజయేంద్ర, జబీర్ భాషాలు సూచించారు. సోమవారం కొత్తపల్లి, గోకవరం, ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ప్రతి ఒక్కరు ఈ మాత్రలను వేసుకొని నులిపురుగుల నివారణకు సహకరించాలని కోరారు.

# మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకే పెద్దపీట







**ప్రతి భక్తునికి పూర్తి సంతృప్తి దర్శనమయ్యేవిధంగా, తొక్కిసలాట లేకుండా పటిష్ట చర్యలు తీసుకోండి**

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించండి**

**దేవస్థానం అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రుల బృందం**

శ్రీశైలం ఫిబ్రవరి 10 పల్లె వెలుగు మహాశివరాత్రి పర్వదిన సందరాన్నే పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి విచ్చేసే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి తొక్కిసలాట లేకుండా శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సంత ృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్‌రూంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హెూం శాఖ మంత్రి వి. అనిత, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, ఎస్.పి. అధిరాజ్ సింగ్ రాణా గారు, జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్, ఉత్సవాల అధికారి చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు గార్లతో కలిసి మహాశివరాత్రి ఏర్పాట్లపై విస్తృత సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లదర్శనమయ్యేలా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పించాలని దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పలు బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు గత సంవత్సరం కంటే ఈ ఏడాది 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశాన్ని ద ృష్టిలో ఉంచుకుని ఆ మేరకు ఏర్పాట్లు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రతి భక్తునికి శ్రీస్వామిఅమ్మవార్ల అనుగ్రహం పొందేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, హెూల్డింగ్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి పార్కింగ్ ప్రాంతం నుండి ఉచితంగా మినీ వాహనాల ఏర్పాట్లు, దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు. 11 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూ లైన్ నందు భక్తులకు పాలు, మంచినీరు, బిస్కెట్లు అల్పాహారం పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. పసిపిల్లలు కలిగిన వారికి క్యూలైన్లో ఉన్న మహిళలకు పాలు బిస్కెట్లు అందిస్తామని తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సమయాలలో 24, 25, 26,27 నాలుగు రోజులలో క్యూలైన్సలో వచ్చిన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేయాలని దేవస్థానం అధికారులను మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ఆరు డ్రోన్ కెమెరాలను పోలీసు అధికారులకు ఇచ్చేందుకు దేవదాయశాఖ సిద్ధంగా ఉందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పిని సూచించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా పర్యవేక్షించేందుక అవసరమైన మోటార్ వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 40 కి.మీ మేర పాదయాత్రతో వచ్చే భక్తులకు స్థానిక చెంచు గూడెములలో ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి మంచినీరు, బిస్కెట్లు తదితర వాటిని ఏర్పాటు చేసుకోవాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ చెక్‌పోస్టులను, దేవదాయశాఖ చెక్ పోస్టులలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఉచితంగా వాహనాలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ,పోలీస్, దేవదాయ శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, ప్రముఖుల దర్శనాలకు టైంస్లాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంఎల్ఏ సూచనలు ఆహ్వానించదగినవని అన్నారు. ఈ సమావేశానికి ముందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను విపులంగా వివరించారు. సోమవారం ఉదయం దేవదాయశాఖ కమీషనర్, రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్. చంద్రశేఖర అజాద్‌లు భక్తుల క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.






# ఇద్దరు డీజిల్ దొంగలు అరెస్ట్.. కారు స్వాధీనం



గుంటూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగుగుంటూరు జిల్లా,డీజిల్ దొంగిలిస్తూ పోలీసులకు పట్టుబడకుండా తిరుగుతున్న ముగ్గురు నిందితులను పెదకాకాని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ. 5. 800 విలువగల డీజిల్ ఆయిల్, షిఫ్ట్ డిజైర్ కార్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు సాధనాల విజయ్ బాబు, కొలికొండ వెంకట రావు, అబ్బినేని వెంకట నరసయ్య గా గుర్తించి వీరిపై కేసు నమోదు చేసి త్వరలో కోర్టు హాజరు పరుస్తామని పెదకాకాని సీఐ నారాయణస్వామి మీడియాకు తెలిపారు...

# "మహి కిషోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం అక్షరం సిద్ధాంతానికి మద్దతుగా వేడుక"

పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 10 మహి కిషోర్ ఫౌండేషన్ వారి 6వ వార్షికోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ యొక్క ముఖ్య సిద్ధాంతాలు అక్షరం, ఆసరా ,ఆదరణ. వీటిలో అక్షరానికి సంబంధించి సపోర్ట్ గా ఉన్నటువంటి ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు. డబ్బు ఎలాగైనా సంపాదించుకోవచ్చు చదువు ద్వారా సంస్కారాన్ని మర్యాదను పొందవచ్చని దానికి సహకరించిన ఉపాధ్యాయులకు క ృతజ్ఞతలు తెలిపారు. వారి సేవలు వెలకట్టలేనివని చైర్మన్ మహేశ్వరమ్మతెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశ గారు సంధ్య గారు, వైభవ్ గారు, హుస్సేన్ గారు హుస్సేన్ భాష గారు, చెన్నయ్య గారు, భాస్కర్ గారు షణ్ముఖం గారు, పాల్గొన్నారు. సమాజానికి దారి చూపే ఉపాధ్యాయులు లను గౌరవించుకోవడం వారి అద ృష్టమని మహేశ్వరమ్మ గారు తెలిపారు.



# ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

బనగానపల్లె ఫిబ్రవరి 10 పల్లె వెలుగు కోయిలకుంట్ల మండల పరిధిలోని గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు గత ఏడు వారాలుగా బిల్లులు పడక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ మాట్లాడుతూ ఏడు వారాలుగా ఉపాధి కూలీలు పనులు చేసిన బిల్లులు పడకపోతే కుటుంబ జీవనం ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని వారు అన్నారు. అలాగే



రవాణా చార్జీలు పెట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవి ధంగా పనిచేసే చోట మౌలిక సదుపా యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నా రన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు బడ్జెట్ విషయంలో పునరా లోచిం చాలని ప్రస్తుతం కేటాయించిన 86 వేల కోట్ల రూపాయలు ఏ మూలకు సరిపోవని వారన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు రాముల మ్మ,దిబ్బరాజు, శాంతమ్మ, జయమ్మ, దేవి, హనుమంతు, బాబు, మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజాకి తొలి ప్రాధాన్యత ఓటు అఖండ విజయం చేకూర్చండి.



### -మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి ఎన్టీటీపీఎస్ పరిసర ప్రాంతాల్లో ఉండవల్లి శ్రీదేవి విస్తృత పర్యటన.

**ఎన్టీఆర్ జిల్లా, (ఇబ్రహీంపట్నం,) చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** ఉమ్మడి కృషా?, గుంటూరు జిల్లాల ఎన్డీయే కూటమి బలపరిచిన పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి పట్టభద్రులందరూ తొలి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని మాజీ ఎమ్మెల్యే మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం పరిధిలోని నార్ల తాతారావు విద్యుత్ థర్మల్ విద్యుత్ కేంద్రం పరిసర ప్రాంతాల్లోఉండవల్లి శ్రీదేవి సోమవారం సాయంత్రం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమష్టి కృషి చేయాలని సూచించారు. ఆలపాటి రాజాకి వస్తున్న ఆదరణ చూస్తే ఎమ్మెల్సీగా ఆయన గెలుపు తథ్యమని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. దశలవారీగా



ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గారిని గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఆఖరి రోజు 29 అభ్యర్థులు 48 నామినేషన్ పత్రాలు దాఖలు

### మొత్తంగా 49 అభ్యర్థులు 72 నామినేషన్ పత్రాలు దాఖలు సోమవారంతో ముగిసిన నామినేషన్ల గడువు, 11న పరిశీలన, 13న ఉపసంహరణ అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10: పల్లె వెలుగు** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఆఖరి రోజు 29 మంది అభ్యర్థులకు చెందిన 48 నామినేషన్లు దాఖలయ్యాయి. సంబంధిత అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ క్రమంలో అభ్యర్థుల చేత రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. సోమవారం తాజాగా 29 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఆఖరి రోజు దాఖలైన 48 నామినేషన్లతో కలిపి ఇప్పటి వరకు 49 మంది అభ్యర్థులకు చెందిన 72 నామినేషన్లు దాఖలయ్యాయి.



నామినేషన్ల పరిశీలన ప్రక్రియ 11న, ఉప సంహరణ 13న ఉంటుంది. పరిశీలన, ఉపసంహరణ పూర్తయిన తర్వాత బరిలో ఎంత మంది నిలుస్తారన్నది తేలుతుంది. దాని తర్వాత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తుల కేటాయింపు, ఇతర ప్రక్రియలు కొనసాగుతాయి. ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి నామినేషన్ల గడువు ముగిసే వరకు మొత్తం ప్రక్రియను ఆర్వో ఆదేశాల మేరకు ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు పర్యవేక్షించారు. ఎన్నికల సెల్ అధికారులు ఇతర సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేశారు. అభ్యర్థులకు పూర్తి సహాయ, సహకారాలు అందజేశారు. టిడిపి తరపున వీరభక్తులు రాజశేఖర్ తమ నామినేషన్ దాఖలు చేశారు. వీరితోపాటు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత ఆల్బెండజోల్ మాత్రలను మింగించండి





### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణీయా

**సుండిపెంట/శ్రీశైలం, ఫిబ్రవరి 10:-పల్లె వెలుగు** మనం ఆనందంగా ఉండాలంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్నీ పురస్కరించుకొని సుండిపెంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల మనకు ఎన్నో సమస్యలు శరీరంలో ఉత్పన్న మౌతాయని కావున చేతులను, గోర్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నులిపురుగులు మన కడుపులోనే ఉంటూ మనం తినే ఆహారాన్ని అవి తింటాయని తద్వారా మనకు ఆహారం ద్వారా అందవలసిన బలాన్ని అవి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మన శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల శరీరం లో జీర? సమస్యలు రక్తహీనత నీరసం కలుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని ప్రధానోపాధ్యాయాలను ఆదేశించారు. జిల్లాలోని 1950 ప్రభుత్వ పాఠశాలలు, 147 జూనియర్ కళాశాలలో చదువుతున్న 4,29,000 మంది విద్యార్థులందరి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి రక్తహీనతను అధిగమించాలన్నారు. ఈరోజు మిస్సయిన విద్యార్థులకు ఈనెల 17వ తేదీ మాప్ అప్ రౌండ్ లో కచ్చితంగా నులి పురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, మెడికల్ అధికారులు, హై స్కూలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



### అంగన్వాడి కేంద్రంలో ఆల్బెండజోల్ పంపిణీ చేసిన ఎంపీడీఓ

**శిరివెళ్ల ఫిబ్రవరి :** మండల కేంద్రంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ సువర?లత అధ్యక్షతన ఎంపీడీఓ సి శివమల్లేశ్వరప్ప అంగన్వాడి చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.

జాతీయ ఆల్ బెండజోళ్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షణలో భాగంగా శిరివెళ్లలోని ఉమామహేశ్వరి అంగన్వాడి సెంటర్ ను ఎంపీడీవో తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంగన్వాడిలోని చిన్నారులకు గర్భిణీ బాలింత మహిళలకు అందుతున్న పౌష్టిక ఆహారం చిన్నారులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ బాల బడి తదితర అంశాల గురించి సూపర్వైజర్ సువర?లతను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆల్బెండజోళ్ళు మాత్రల వల్ల చిన్నారులకు ఆరోగ్య ఫలాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు వారందరికీ ఆరు నెలలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లు జాతీయ నులిపురుగుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కలుషితమైన నీరు ఆహారం అపరిశుభ్రత కారణంగా మురి నులిపురుగులు వస్తాయని ఎంపీడీవో సూచించారు. చేతులు శుభ్రం చేసుకోవడం కాళ్లకు చెప్పులు వేసుకోవడం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి ఆగస్టు నెలలో ఏడాదికి రెండుసార్లు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్ర వేసుకుంటే నులిపురుగులను వరికట్ట వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వసుంధర దేవి మరియు టీచర్లు ఉమామహేశ్వరి సుబ్బమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి



**బనగానపల్లె ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** బనగానపల్లె మండల పరిధిలోని కైప గ్రామంలో రెండు కోట్ల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేపడుతున్న సిమెంట్ రోడ్లను రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని నాణ్యతలో ఎటువంటి రాజీ పడవద్దు అని ఇంజనీర్లకు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్కు ఆదేశాలు ఇచ్చారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. సచివాలయంలో సీఎంను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, ప్రధాన అర్చకులు అందించారు. ఈనెల 21వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో జరిగే బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు సీఎం చంద్రబాబుకు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి . సిపిఐ



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని జగనన్న కాలనీ సమీపంలో చాబోలు, 80బన్నూర్, సిద్దేశ్వరం గ్రామాల దళిత ,గిరిజనులకు ప్రతి కుటుంబానికి 3సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ లేని పక్షంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి నిరు పేదలు ర్యాలీ గా వెల్లి తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ముట్టడి చేశారు.ఈ సందర్భంగా వి. రఘురామమూర్తి జిల్లా నాయకులు ఎం .రమేష్ బాబు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలంలో వందలాది మంది ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు పూరి గుడిసెల్లో అద్దె భవనాల్లో నివసిస్తున్నారని విరికి న్యాయం చేయాలన్నారు. ఛాబోలు గ్రామస్తులు మా ఇల్లు కూలిపోయే ప్రమాద ముంది మాకు గూడు కల్పించండి అని వేడుకుంటున్న స్పందించడం లేదన్నారు. 80 బన్నూరు గ్రామంలో ఉన్న గిరిజనులు అర సెంట్ లో నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే జుపాడు బంగ్లా మండలంలో అత్యధికంగా అసైన్మెంట్ భూములు ఉన్నాయని అలాంటి భూములను అధికారులు గుర్తించి నిరుపేదలైన పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలని వారు కోరారు. స్పందించిన తహసిల్దార్ ఇప్పటికే జిల్లా కలెక్టర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకు విషయం తెలిపానని అన్నారు. జిల్లా దివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు మాటాడుతూ మీ సమస్యను డివిఎంసి మీటింగ్ లో కలెక్టర్ కు వివరించామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నందికొట్కూరు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ మండల నాయకులు నరసింహ, శ్రీరాములు, నాగన్న,వెంకటరమణ చాబోలు నాయకులు వెంకట రమణ, గిరిజన సంఘం నాయకులు బాలకృష?,సిద్ధేశ్వర గ్రామ నాయకులు మధు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రంగరాజన్ మీద దాడి ఘటనపై పోలీసుల కీలక ప్రకటన

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్పై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు కీలక ప్రకటన చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డితో పాటు ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. తమకు ఆర్థిక సాయం చేయాలని, తాము స్థాపించిన రామరాజ్యంలో సభ్యులను చేర్చాలని వీరరాఘవరెడ్డి డిమాండ్ చేశారని, అందుకు రంగరాజన్ నిరాకరించాడని డీసీపీ తెలిపారు. ఈ క్రమంలో దాడి జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలతో పాటు మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించామన్నారు. నిందితులు ఖమ్మం, నిజామాబాద్కు చెందిన వారని వెల్లడించారు. సాయంత్రం వీరరాఘవరెడ్డిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరరాఘవరెడ్డి 2022లో రామరాజ్యంను స్థాపించాడని, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేసుకున్నట్లు చెప్పారు. రామరాజ్యంలో చేరిన వారికి రూ.20 వేలు ఇస్తానని ప్రకటించారని... రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫాం కుట్టించుకోమని చెప్పారని డీసీపీ వెల్లడించారు. రామరాజ్యం బ్యానర్తో ఫొటోలు, వీడియోలు తీసి ప్రచారం చేసుకున్నట్లు చెప్పారు. ఈ నెల 7వ తేదీన వాహనాల్లో మరో 25 మందితో కలిసి వీరరాఘవరెడ్డి చిలుకూరు ప్రధాన అర్చకుడు రంగరాజన్ వద్దకు వచ్చి ఆర్థిక సాయం అడిగి, ఆ తర్వాత దాడి చేసినట్లు డీసీపీ వెల్లడించారు. ప్రస్తుతం మణికొండలో ఉంటున్న వీరరాఘవరెడ్డిది తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం గ్రామమని డీసీపీ తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత





## అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ

**కర్నూలు పల్లె వెలుగు .....** నగరంలో వసతుల కల్పనకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష? అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో:**

1. వీకర్ సెక్షన్ కాలనీలో సమీపంలోని దిలీప్ నగర్ నందు సిసి రహదారి నిర్మించాలని స్థానికులు జానకి రామిరెడ్డి, రమణ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు విన్నవించారు.

2. వెంకటనాయుడు కళ్యాణ మంటపం సమీపంలోని బాలాజీ నగర్ నందు రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు చంద్రశేఖరయ్య, సత్యనారాయణ రెడ్డి కోరారు.

3. 21వ వార్డు శ్రీలక్ష్మి నగర్ నందు మురుగు కాలువపై శాశ్వత నిర్మాణాలు వల్ల పూడికతీత పనులు చేపట్టక మురుగు నీరు ప్రవాహానికి ఆటంకంగా మారిందని స్థానికులు బి.శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు.

4. 105వ సచివాలయ పరిధిలో విజయలక్ష్మి నగర్ నందు మట్టి రహదారి అధ్వానంగా ఉందని, సిసి రహదారి నిర్మించాలని స్థానికులు ప్రవీణ్ భాను, నాగరాజు, రవి తదితరులు విన్నవించారు.

5. 17వ వార్డు సప్తగిరి నగర్ నందు మురుగు కాలువ సక్రమంగా లేక, మురుగు నీరు రహదారిపైకి వస్తుందని, 20వ వార్డు కళావతి నగర్‌లోని వీధి దీపాలు వెలగటం లేదని సిపిఐ పార్టీ ప్రతినిధి పి.రామకృష? రెడ్డి, స్థానికులు మహేష్, పవన్ తదితరులు విన్నవించారు.

6. చిదంబరావు వీధి నందు రహదారి మధ్యన నిరుపయోగ బోరు పైపు వల్ల ప్రమాదకరం ఉందని, వెంటనే దానిని తొలగించాలని స్థానికుడు జి.పురుషోత్తం విన్నవించారు.



# మీ సెల్ ఫోన్స్ ద్వారా ఒటీపీ ని ఆధార్, బ్యాంకు వివరాల ను ఆపరిచిత వ్యక్తులకు షేర్ చేయకండి.





## జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య.

**కర్నూలు పల్లె వెలుగు ....**మీ సెల్ ఫోన్స్ కి వచ్చే ఒటీపీ ని, ఆధార్, బ్యాంకు వివరాల ను ఆపరిచిత వ్యక్తులకు షేర్ చేయకూడదని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పేర్కొన్నారు.

సోమవారం సునయన ఆడిటోరియంలో సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందఠరేగా %చీ×జ ఙ×ూ% వారి ఆధ్వర్యంలో పిపిటి ద్వారా సైబర్ నేరగాళ్ళ వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రీవెన్స్ కు హాజరైన అధికారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మీ సెల్ ఫోన్స్ ద్వారా %ూఉూ% ని ఆధార్, బ్యాంకు వివరాల ను ఆపరిచిత వ్యక్తులకు షేర్ చేయకూడదు ఇలా చేయడం వల్ల సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు ఖాతాలోని నగదులను దొంగిలించే అవకాశం ఉందన్నారు. ఆన్ లైన్ లో వ్యక్తిగత సమాచారం షేర్ చేసుకోవద్దని అనధికారిక ఆధార్ చెల్లింపు నోటిఫికేషన్లపై జాగ్రత్త వహించాలన్నారు. నిజమైన కొరియర్ సేవలు మీరు బుక్ చేయని పార్సెల్ కోసం ఎలాంటి ఫీజు చెల్లించమని అడిగారు అనేది గుర్తుంచుకోవాలన్నారు. %ఖ్జ% నవీకరణల పేరుతో పాన్, ఆధార్ లేదా బ్యాంకు వివరాలు అడిగే అనధికార సంఖ్యల నుంచి లింకులను ఎప్పుడూ క్లిక్ చేయకూడదు. అధిక రాబడులు కలిగిన ఆన్ లైన్ పెట్టుబడుల ఆఫర్లను నమ్మవద్దని అన్నారు.వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు అడిగే అనధికార కాల్స్ కు ఎప్పుడూ స్పందించకూడదని మీ మొబైల్లోని యాప్స్ ను క్రమం తప్పకుండా సమీక్షించండి-అవసరం లేని అనుమతులను రద్దు చేయండి మరియు ఉపయోగం కాని యాప్ లను తొలగించుకోవాలన్నారు. జాగ్రత్త వహించండి, పేమెంట్స్ స్వీకరించడానికి %ఞ=% కోడ్స్ స్కాన్ చేయడం లేదా %ూఞ/×చీ%లను పంపడం ఎన్నడూ లేకపోతే చేయకూడదన్నారు. ఇవి మోసగాళ్లు స్కామ్ కోసం ఉపయోగించే వ్యూహాలు.ఎటువంటి ప్రభుత్వ సంస్థలు (పోలీస్, %జదీ×, జుఙ%) వీడియో లేదా వాయిస్ కాల్ ద్వారా మీ పై ఎటువంటి దర్యాప్తు చర్యలు కానీ లేదా అరెస్టు కానీ చేయలేవన్నారు. టెలికాం శాఖ లేదా %ు=ూ×% నుండి వచ్చిన వాయిస్ కాల్స్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకండి అని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.%చీ×జ ఙ×ూ% ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ మోసాలు, డేటా లీక్‌లు, హ్యాకింగ్ వంటి ముప్పులు తీవ్రమవుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని %ళిచీ×జ ఙ×ూ% ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో "ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండండి" అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పిపిటి ద్వారా హాజరైన అధికారులకు అవగాహన కల్పించారు. సైబర్ భద్రతపై అవగాహన కల్పించడం, సురక్షితమైన ఇంటర్నెట్ ప్రవర్తనను ప్రోత్సహించడం మా ముఖ్య ఉద్దేశ్యంగా ఉంది అని అన్నారు.



# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత పై క్రీడో స్కూల్ విద్యార్థినులకు అవగాహన సదస్సు



## ఎంవిఐ, కె రవీంద్ర కుమార్,

**కర్నూలు పల్లె వెలుగు .....** కర్నూలు జిల్లా కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామం లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో క్రేడో స్కూల్లో విద్యార్థినిలకు 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు 25వ రోజు కొనసాగుతున్నాయి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు నిర్వహించారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవీంద్ర కుమార్, పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, క్రెడో స్కూల్ 8,9,10, తరగతి విద్యార్థినులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించరు. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్లు మరియు విద్యార్థులు విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. స్కూల్ పిల్లల బస్ డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ఎలా ఎక్కాలి ఎలా దిగాలని సూచనలు తెలియజేశారు. బస్సులో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా ప్రాణాలను కాపాడుకోవాలని జాగ్రత్తలను పాటించడం నేర్పారు. ఈ సందఠరేగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, విద్యార్థులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర? అవగాహన కల్పించరు. రవాణా కార్యాలయంలో ఆన్లైన్కు సంబంధించి 83 సేవలను అనగా వాహనాల ట్రాన్స్ఫర్ ఫిట్నెస్ సర్టిఫికెట్స్ రోడ్డు పర్మిట్ లైసెన్స్ సంబంధించి ఎల్ ఎల్ ఆర్ డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్స్ డూప్లికేట్ లైసెన్స్ ఇంటర్నేషనల్ లైసెన్స్ భారీ వాహనాల టాక్సెస్ తదితర సేవలను అందిస్తున్నట్లు ఆయన విద్యార్థులకు తెలిపారు, ఎల్ ఎల్ ఆర్ ఎలా తీసుకోవాలి ఎల్ ఎల్ ఆర్ పరీక్షకు వచ్చినప్పుడు పది నిమిషాలు కాలపరిమితి ఉంటుందని, 20 ప్రశ్నలు ఉంటావి, 12 ప్రశ్నలకు జవాబు మార్కులు రావాలన్నారు. ఎల్ ఎల్ ఆర్ గడువు ఆరు నెలల కాలపరిమితి ఉంటుందన్నారు. ఎల్‌ఎల్‌ఆర్ వచ్చినవారు 30 రోజుల తర్వాత పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్కు అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. డ్రైవింగ్ పరీక్షలో వాహనం నడిపేటప్పుడు సిగ్నల్స్ ను గమనించి రెడ్ సిగ్నల్ పడినప్పుడు బండి నిలుపుకోవాలన్నారు ఎల్లో సిగ్నల్ పడినప్పుడు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలన్నారు. గ్రీన్ సిగ్నల్ పడినప్పుడు ముందుకు వెళ్లాలని విద్యార్థినులకు సూచించారు. రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు చిహ్నాల బోర్డులను చూపించి వాటి గురించి విద్యార్థులకు తెలియజేశారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్ ఎం బి సుధాకర్ రెడ్డి.

నాగరాజు నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డ్లు. క్రేడో స్కూల్ విద్యార్థులు, క్రేడో స్కూల్ బస్ డ్రైవర్లు క్లీనర్లు మరియు యజమాన్యం, పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి యోగా లీగ్ పోటీలు

### - లీగ్ ఓవర్ ఆల్ ఛాంపియన్గా కర్నూలు జిల్లా జట్టు



**కర్నూలు పల్లె వెలుగు ..** యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పెద్దపాడులోని వేదాన్ని పాఠశాల నందు నిర్వహిస్తున్న 1 వ రాష్ట్ర స్థాయి యోగా లీగ్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ సందఠరేగా ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కర్నూలు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రేణుక ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు.ఈ సందఠరేగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్,యోగ అసోసియేషన్ ఆఫ్ కర్నూలు జిల్లా సంయుక్తా ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అనేక యోగ కార్య క్రమాలలో నిర్వహిస్తూ ప్రజలను ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే చైతన్యం చేయడం అభినంద నీయమన్నారు. అనంతరం రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ లీగ్ పోటీల ఓవరాల్ ఛాంపియన్గా కర్నూలు జిల్లా జట్టు 105 పాయింట్స్ నిలిచిందని,95 పాయింట్లతో అనంతపూర్ జిల్లా జట్టు రెండో స్థానంలో నిలువగా,92 పాయింట్లు నంద్యాల జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచిందని వివరించారు. కార్యక్రమంలో వేదాన్ని పాఠశాల కరస్పాండెంట్ పరమేష్, పోటీల నిర్వాహక అధ్యక్ష కార్యదర్శులు దండు విద్యాసాగర్,ఫయాజ్,జిల్లా యోగ సంఘం సభ్యులు ఈశ్వర్ నాయుడు, ముంతాజ్ బేగం,పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

# మొరాయించిన సర్వర్‌కు అధికారుల చొరవతో మోక్షం



**కర్నూలు పల్లె వెలుగు .** కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రంలో సోమవారం గంటన్నర పాటు వెబ్సైట్ సర్వర్ మొరాయించింది. దీంతో పన్ను చెల్లింపుదార్లు క్యూలో నిరీక్షించారు. ఈ విషయాన్ని మేనేజర్ ఎన్.చిన్నరాముడు తెలుసుకుని అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? దృష్టికి తీసుకొళ్ళారు. వెంటనే రాష్ట్ర పురపాలక శాఖ టెక్నికల్ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారించారు. అనంతరం పన్ను చెల్లింపుదార్ల వద్దకు మేనేజర్ సముదాయించారు.



# లోకసభ స్పీకర్ శ్రీ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్



**ఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష? రాజు సోమవారం నాడు ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందఠరేగా, ఈ నెల 22వ తేదీ నుంచి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ శాసనసభ హాలులో ఎమ్మెల్యేల కోసం నిర్వహించనున్న ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించవలసిందిగా ఆయనను కోరారు. ఓరియెంటేషన్ కార్యక్రమం మొదటి రోజు ప్రారంభోత్సవానికి లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా హాజరవుతారు. రెండో రోజు ముగింపు కార్యక్రమానికి వెంకయ్య నాయుడు విచ్చేస్తారు.



# చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం







## పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగ...చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. సోమవారం స్థానిక ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ అందజేశారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో, బాల బాలికల్లో పౌష్టికాహార లోపం , రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుందన్నారు.. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఒకరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.... ఏదైనా కారణం చేత 10 వ తేదిన మాత్రలు అందని పిల్లలకు 17 వ తేదీన మాత్రలను అంద చేస్తారని కలెక్టర్ తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉంటే రక్త హీనత కు గురి కావల్సి వస్తుందని, అందువల్ల విద్యార్థు లందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముద్రించారని, ప్రతి రోజు పాఠశాలలో ప్రార్థన చేసే సమయంలో వాటిని చదవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు . తెలిపారు.. భోజనం తినకముందు, తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.. అదే విధంగా గోళ్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పండ్లను శుభ్రమైన నీటితో కడిగి తినాలన్నారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల తన ఇంటి పక్కనే ఉందని, పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ప్రార్థన నిర్వహించే సమయం లో కానీ, పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి వెళ్ళేటప్పుడు విద్యార్థులు చాలా క్రమశిక్షణతో క్యూ లైన్ లో వెళ్లడం గమనించడం జరిగిందని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ నులిపురుగుల నివారణ పై ప్రశ్నలు వేసి, వారి సమాధానాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, డాక్టర్ శైలేష్ కుమార్, వైద్యాధికారి మాధవి, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు..

# సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి







## పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను చూడడం లో జాప్యం ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు....సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 17, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 12, డిఎస్ఓకు సంబంధించి 2, జిల్లా పురావస్తు అధికారి, కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పౌర సరఫరాల అధికారి, హౌసింగ్ పిడి, వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి లాగిన్ లను ఓపెన్ చేసి దరఖాస్తులను చూడడం లో జాప్యం చేసిన అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎప్పటికప్పుడు లాగిన్ ను ఓపెన్ చేసి అర్జీలను చూడడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు..డిఎస్డిఓ, సి.బెలగల్ తహశీల్దార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్, ఆలూరు, ఆస్పరి ఎంపిడిఓల లాగిన్ లలో వచ్చిన దరఖాస్తులను ఇంకా ఓపెన్ చేసి చూడలేదని, వెంటనే లాగిన్ లను ఓపెన్ చేసి చూసి అర్జీలను పరిష్కారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోనేటమ్మపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం

## -సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్





నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 10 .కర్నూలు, పల్లె వెలుగు :నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బ్రాహ్మణ కోట్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ కోనేటమ్మ పల్లి గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గానీ గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి, సైబర్ మోసాల బారిన పడకూడదని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు, మీ వ్యక్తిగత సమాచారం ఎవరితో పంచుకోరాదని ప్రజలకు అవగాహన కలిగించారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.


### దస్తగిరికి జైల్లో బెదిరింపులు...

### బీటెక్ రవిని ఆరా తీసిన విచారణ అధికారి

వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరికి కడప జైల్లో డాక్టర్ చైతన్య రెడ్డి నుంచి బెదిరింపులు ఎదురుకావడం పట్ల విచారణ కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ విచారణ అధికారిగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా రాహుల్ కడపలో విచారణ కొనసాగిస్తున్నారు. విచారణలో భాగంగా రాహుల్ తాజాగా టీడీపీ నేత బీటెక్ రవిని ఆరా తీశారు. అప్పట్లో కడప జైల్లో దస్తగిరి, బీటెక్ రవి ఎదురెదురు బ్యారక్ ల్లో ఉన్నారు. దస్తగిరి బ్యారక్ లోకి చైతన్య రెడ్డి వెళ్లాడా, లేదా? అని బీటెక్ రవిని ప్రశ్నించారు. అందుకు బీటెక్ రవి బదులిస్తూ... దస్తగిరి ఉన్న బ్యారక్ లోకి చైతన్య రెడ్డి వెళ్లడం చూశానని బదులిచ్చారు. చైతన్య రెడ్డి రాకపై ఆరోజే జైలు సిబ్బందిని ప్రశ్నించానని బీటెక్ రవి తెలిపారు. కాగా, విచారణ అధికారి రాహుల్ ఇప్పటికే డాక్టర్ చైతన్య రెడ్డి, కడప జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్ లను విచారించారు. జైలు సిబ్బందిని కూడా ప్రశ్నించారు.

# నరసింహ కార్పొరేట్ గ్రూప్స్ ఫైనాన్స్ ఆఫీసును ప్రారంభం

## -ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 10 . పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక ఉప్పరిపేటకు చెందిన పసుపులేటి నారాయణ , పసుపులేటి నవీన్ రాయల్ స్థానిక పద్మావతి నగర్ రోడ్ సలీంనగర్ నందు శాంతిరాం హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నరసింహ కార్పొరేట్ గ్రూప్స్ ఫైనాన్స్ ఆఫీస్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ..ఈ సందరరేగా ఫయాజ్ మాట్లాడుతూ ఫైనాన్స్ రంగంలో దినదినాభివ ృద్ధి చెందాలని అందరికీ మీ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు (అబ్బు) , బండారు సాయికుమార్ , పసుపులేటి ప ృధ్విరాజ్ , కామిని మల్లికార్జున , బద్రిశెట్టి రవి , సుధాకర్ , ఇసుక చాంద్ ,వంశీ , విక్కీ , రాజు , దిలీప్ , సుభాష్ , మహేష్ , దుర్గా ,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా కేంద్రంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

## -16 మోటర్ సైకిళ్ళు స్వాధీనం -వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి



నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 10 . పల్లె వెలుగునంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల ఎస్డిపిఓ మంద. జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల పట్టణంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు ఉపయోగించి నేరస్తులు ఏదైనా నేరం చేస్తారనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఈ సందరరేగా నంబర్ ప్లేట్ లేని 16 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. కావున ప్రజలు ఎవరైనా నంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిళ్ళు ,ఆటో లు మరి ఏ ఇతర వాహనాలను నడపరాడని పోలీస్ వారి సూచనలను ఎవరు ఉల్లంఘించిన సదరు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.



# జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ముమ్మర తనిఖీలు



నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 10 . పల్లె వెలుగు :నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్త ృత తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం ,పిడిఎస్ రైస్ , గంజాయి మొదలగు వాటిని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విసిబుల్ పోలీసులు నిర్వహించడం జరుగుతుంది.పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సైబర్ క్రైమ్ ,రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు ,మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో నేరనియంతరణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విసిబుల్ పోలింగ్ తనిఖీలు ఆయా గ్రామాలలో పోలీసు అధికారులు వారి సిబ్బందిచే ఫుట్ పెట్రోలింగ్ నిర్వహణ.





# అగ్నిప్రమాదంలో పక్కా ఇళ్లు దగ్ధం..

## కట్టుబట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం..



**ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** మంగపేట మండలంలోని తిమ్మంపేట నేతకాని వాడ (ఎస్సీ కాలనీ)కి చెందిన గాందెర్ల సమ్మయ్య, సమ్మక్క దంపతులకు చెందిన పక్కా ఇళ్లు అగ్నిప్రమాదంలో కాలి బూడిద అయింది. దీంతో బాధితులకు 2 లక్షల ఆస్థి నష్టం జరిగిందని వాపోయారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజు వారీ కూలీ పనుల్లో భాగంగా ఉదయం 9 గంటలకు గ్రామంలోని ఓ రైతుకు చెందిన వరి పంటలో కలుపు తీసే కూలీకి వెళ్లామని తెలిపారు. ఈ క్రమంలో 12 గంటల ప్రాంతంలో తమ ఇళ్లు అగ్నిప్రమాదానికి గురై కాలిపోతున్నట్లు బంధువులు సమాచారం ఇవ్వడంతో పని దగ్గర నుండి ఇంటికి వచ్చే వరకు ఇళ్లు పూర్తిగా దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలవలేదని ఎలా జరిగిందో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్లు కాలిపోవడంతో తమ కుటుంబం కట్టుబట్టలతో మిగిలిందని, మహిళా సంఘం లోను కోసం కట్టాల్సిన 20 వేల డబ్బులు, దుస్తులు, బియ్యం, బీరువా, వంట సామాగ్రి పూర్తిగా కాలిపోయి 2 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నేతకాని యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# శ్రీశైలంలో నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం. ఫిబ్రవరి 10 . పల్లె వెలుగు:** శ్రీశైలంలో నందీశ్వరస్వామివారికి విశేషపూజలు త్రయోదశి సందరరేగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది.

ప్రతి మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలోకూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా సోమవారం మొత్తం 27 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. సోమవారం నిర్వహించబడుతున్న పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కరా?టక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ పూజాదికాలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజజరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, పలు ఫలోదకాలతోనూ హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించనున్నారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరుగుతుంది.పురుషసూక్తం, వ ృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలు జరిపించబడుతాయి. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామివారికి సమర్పిస్తారు. చివరగా స్వామివారికి నివేదన సమర్పించబడుతుంది.

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:** ఆళ్ళగడ్డ మండలం, పాత కందుకూరు గ్రామ సీనియర్ వైఎస్ఆర్సిపి గంగుల నారాయణరెడ్డి మనువని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి సోమవారం నాడు జరిగిన పుట్టినరోజు వేడుకలకు మాజీ పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి , ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి గూబ గుండం వెంకటసుబ్బారెడ్డి, దామోదర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరైనారు, అంతకు ముందు భైరవ స్వామి ఆలయాన్ని చేరుకున్న వారికి వైకాపా సీనియర్ నాయకులు గంగుల రామిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం భైరవ స్వామి ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజ లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అహోబిలేసుని పారువేట పల్లకి మోసిన డి.ఎస్ .పి ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతి నిధి ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట ఉత్సవాలలో భాగంగా అహోబిలేసుని పార్వతీ పల్లకి సోమవారం ఆళ్లగడ్డ పట్టణం లోని డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకుంది. ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, పోలీస్ సిబ్బంది శ్రీ స్వామివారి పల్లకి కి ఘనంగా స్వాగతం పలికి విశేష పూజలను నిర్వహించారు. పారువేట పల్లకి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందరరేగా డిఎస్పి ప్రమోద్ శ్రీ స్వామివారి పల్లకిని మోసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి పట్టణ ఎస్ఐ చిరంజీవి ఎస్సైలు హరిప్రసాద్ నగీన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ ఐ తిరుపాలు

## కోనేటమ్మపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం




**నందికొట్కూరు ఫిబ్రవరి 10, పల్లె వెలుగు:** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ తిరుపాలు హెచ్చరించారు. నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బ్రాహ్మణకొట్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ కోనేటమ్మ పల్లె గ్రామంలో సోమవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి, సైబర్ మోసాల బారిన పడకూడదని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు, మీ వ్యక్తిగత సమాచారం ఎవరితో పంచుకోరాదని ప్రజలకు అవగాహన మల్పించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

# కీసర నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేసిన..



**కీసర , పల్లె వెలుగు: ఫిబ్రవరి 10:** కీసర నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. స్థానిక రాజకీయాలు, సేవా కార్యక్రమాల అంశాల్లో సహకరిస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కీసర సెక్టర్ ఎసై వెంకటేష్, కీసర బీఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుమన్ బన్నీ, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ , రాంపల్లి దాయర మాజీ సర్పంచ్ గరుగుల మల్లేష్ పాల్గొన్నారు.

# అంగరంగ వైబోవంగా అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట.



**నందికొట్కూరు ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:** నందికొట్కూరు పట్టణ సమీపంలోని ముచ్చుమారి మరియు పగిడ్యాల క్రాస్ రోడ్డు వద్ద శ్రీక ృష? కమిటీ ఆధ్వర్యంలో అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ సీనియర్ నేతా నందికొట్కూరు నియోజవర్గ సమన్వయకర్త గౌరు వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు హాజరయ్యారు. వందలాది భక్తాజి ప్రజల నడుమ వేద పండితులు అభయ ఆంజనేయ స్వామి విగ్రహానికి నిర్వహించే ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే గీత జయసూర్య , టిడిపి నేత గౌరు వెంకటరెడ్డిలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి నేత గౌరు వెంకటరెడ్డి లు అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టను విగ్రహ దాత కొణిదల గ్రామ నాయకులు కిరణ్ కుమార్, శ్రీక ృష? కమిటీ సభ్యులు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి లతో కలిసి ప్రతిష్టింపజేశారు. కార్యక్రమం ఆద్యంత ము ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్ రెడ్డి, దిశెట్టి శ్రీనివాసులు, పి రమేష్, పగడం సోమశేఖర్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి మరియు టిడిపి కార్యకర్తలు భక్తాథి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కల్తీకల్లు నివారించాలని జిల్లా అధికారులకు వినతి




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 10 .పల్లె వెలుగు** నందికొట్కూరు నియోజకవర్గం లో కల్తీ కల్లు ద్వారా మరణిస్తున్న వారి సంఖ్య ఎన్నో కల్తీకల్లు ను నివారించకుంటే ఎం సి పి ఐ యు పార్టీ ఉద్యమానికి సిద్ధం.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజవర్గ పట్టణ లో కల్తీకల్లు ఏరులై పారుతుందని సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్ఓ కి భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) డివిజన్ కన్వీనర్ పాతకోట మరి స్వామి లింగాల శ్రీనివాసులు ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కన్వీనర్ చిన్న కుమార్ వినతి ఇవ్వడం జరిగినది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు డివిజన్ మరియు పట్టణ ప్రాంతంలో కల్తీకల్లు విషపు నీరువలె ప్రవహిస్తుంది. చాక్లెట్ నల్లమందు లిక్విడ్ తదితర పదార్థాలు వేసి వ్యాపారస్తులు ప్రజల ప్రాణాలు తీస్తున్నారని కల్తీ కల్లు తాగి ఎంతమంది చనిపోయిన వారి పేర్లు పొందుపరచాము , నేటికీ కల్లు తాగి అనారోగ్యానికి గురై మెంటల్, మానసిక ఇబ్బందుల పాలవుతున్నారని అనేక విషయాలు అర్జీలో పొందపరిచి ఎం సిపిఐ యు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది.ప్రస్తుతం అమ్ముతున్న కల్లును ల్యాబ్ కు పంపి మంచి కల్లు అమ్మాలని వారన్నారు. లేనియెడల ఎం సి పి ఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర మహిళ సమాఖ్య నాయకురాలు కల్ల జ్యోతి పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ ప్రమాణాల ఇంటర్న్షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 10 . పల్లె వెలుగు** :శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల, నంద్యాల మరియు ఎమ్‌కోర్ టెక్నాలజీ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు మధ్య పారిశ్రామిక సహకార ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా కళాశాల విద్యార్థులు మరియు బోధన సిబ్బందికి పరిశ్రమ నిపుణుల ఉపన్యాసాలు, ఆధునిక వర్క్‌షాప్‌లు, అంతర్జాతీయ ప్రమాణాల ఇంటర్న్షిప్‌లు, అలాగే ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.ఈ ఒప్పందానికి కళాశాల తరఫున ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రమణ్యం అధికారికంగా సంతకం చేశారు. ఎమ్‌కోర్ టెక్నాలజీ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సాయి శ్రీనివాస్ కళాశాలను సందర్శించి నిపుణుల నియామక ప్రక్రియను నిర్వహించడంతో పాటు, ఎమ్ఓయూ పై సంతకం చేశారు.ఈ ఒప్పందం 5 సంవత్సరాల పాటు అమలులో ఉండనున్నది. విద్యార్థులు ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ రంగాలలో అత్యాధునిక పరిశ్రమ అనుభవాన్ని పొందే అవకాశాన్ని ఇది కల్పించనుంది.శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ, విద్యార్థులకు ప్రపంచస్థాయి అవకాశాలను అందించేందుకు అంకితభావంతో ముందుకు సాగుతోంది. ఈ ఒప్పందం, కళాశాల విద్యార్థుల కెరీర్ అభివ ృద్ధికి మరొక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశిస్తున్నాము.

# ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేకపోవడం దారుణం

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 10 . పల్లె వెలుగు** నంద్యాల నడిబొడ్డున ఉన్న బాలాజీ కాంప్లెక్స్ ఉన్న వక్ ే బోర్డ్ స్థలంలోని మాజీ ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను కొనసాగించాలని సయ్యద్ మహబూబాషా జానో జాగో జాతీయా కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో గత ఏడు సంవత్సరాలుగా మైనార్టీ ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనాలు లేకపోవడం దారుణమని విమర్శించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మైనార్టీ ఉర్దూ కళాశాల ఏర్పడి ఏడు సంవత్సరాలు దాటిన నేటికీ సొంత భవనం లేక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో కేవలం రెండు గదులలో ఉర్దూ జూనియర్ కళాశాల నడపడం దారుణం అన్నారు. 2018లో నంద్యాల లో ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగింది.నంద్యాల చుట్టుపక్కల పరిసరాలలో మైనార్టీ జనాభా ఎక్కువగా ఉండడంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయంలో నంద్యాల పట్టణానికి ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు అయింది. నేడు నంద్యాల చెందిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి పదవి ఇవ్వడంతో మైనార్టీ ప్రజలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ చొరవ చూపి ఉర్దూ జూనియర్ కళాశాలను నంద్యాల నడిబొడ్డున ఉన్న బాలాజీ కాంప్లెక్స్ వక్ ే బోర్డ్ స్థలంలోని మాజీ ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సొంత భవనం లేక రెండే గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి మైనార్టీ విద్యార్థులకు శాశ్వత భవనంగా, ఈ భవనాన్ని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉర్దూ జూనియర్ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్లు తగిన సిబ్బందిని నియమించాలని కోరారు.



## నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ గజ్జల



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:** అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి పారువేట సందరమేుగా ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో ఉన్న స్వామివారి తెలుపు దగ్గరికి నరసింహ స్వామి పారువేట పల్లకి చేరింది. ఈ సందరరేగా ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఎంపీడీవో మహబూబ్ ఖాన్ ఆఫీస్ సిబ్బంది స్వామివారి పల్లకి ఘన స్వాగతం పలికారు. ఆనవాయితీ ప్రకారం ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఆఫీస్ సిబ్బంది స్వామివారిని సందర్శించుకుని పూజలు నిర్వహించారు. పల్లకి పూజారి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు స్వామివారిని సందర్శించుకుని పూజలు నిర్వహించారు. వారందరికీ పల్లకి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆరు వేట పల్లకి ఫైర్ స్టేషన్ డిఎస్పీ కార్యాలయం చేరుకుంది



## మీ ప్రథమ ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి వేసి, అభివృద్ధికి బాటలు వేయండి.అబ్జర్వర్ ఎమ్, రాజశేఖర్..



**నూజివీడు: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** నూజివీడు మంత్రి శ్రీ కొలుసు పార్థసారధి క్యాంప్ ఆఫీసు నందు సోమవారం ఉదయం ఈ నెల 27 వ తేదీన జరిగే గ్రాడ్యుట్ ఎన్నికల ప్రక్రియ పై అవగాహన మరియు ఓటు హక్కు వినియోగం పై జనసేన, తెలుగుదేశం,బి, జె, పి. కూటమి నాయకులు మరియు నూజివీడు మున్సిపల్ కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన నూజివీడు నియోజకవర్గ అబ్జర్వర్ ఎమ్, రాజశేఖర్,తదనంతరం నూజివీడు పట్టణంలో గల త్రివిధ పాఠశాల లో ఉపద్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాజశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి క ృషా?, గుంటూరు జిల్లాల గ్రాడ్యుట్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బి,జె, పి, కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మీ ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ వంటి మేధావులను చట్ట సభల్లోకి పంపడం ద్వారా రాష్ట్రం అభివ ృద్ధి బాటలో కొత్త పుంతలు తొక్కుతుందన్నారు, రాజేంద్రప్రసాద్ కు రాజకీయ అనుభవం, మరియు విద్యావేత్త, విద్యా ప్రధాత చట్ట సభల్లో అనుభవం కలిగిన అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా రాష్ట్రం , జిల్లా,మరియు నూజివీడు నియజకవర్గం అభివ ృద్ధి బాటలో ప్రయనిస్తుందన్నారు, అలాంటి మేధావులను మీ యొక్క ప్రథమ ప్రాధాన్యత ఓటుని ఆలపాటి రాజేంద్రప్రసాద్క్ ప్రాధాన్యత 1 వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్ర అభివ ృద్ధి సంక్షేమానికి బాటలు వేయాలని అన్నారు,అనంతరం త్రివిధ పాఠశాలలో ఉపద్యాయులందరూ కలిసి తమ ఓటును రాజేంద్రప్రసాద్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు 1 పై వేయడమే కాక అనేక మంది గ్రాడ్యుట్స్ తో ఓట్లు వేయించి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, తెలుగుదేశం నాయకులు పి, సాంబశివరావు. మున్సిపల్ వైస్ చైర్మన్ పి,సత్యన్నారాయణ, ఫ్లోర్ లీడర్,దుర్గాప్రసాద్, కౌన్సిలర్లు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు అహోబిలం కు మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ రాక..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం ఆలయ దర్శనార్థం రేపు అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ వస్తున్నట్లు ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య తెలిపారు. అభిమానులు తెలిపారు. ఆళ్లగడ్డ ప్రాంతంలోని అభిమానులు, ఫ్యాన్స్ అహోబిలం క్షేత్రానికి విచ్చేసి ఆయన పర్యటనను విజయవంతం చేయాలని అభిమాన సంఘాల వారు విజ్ఞప్తి చేశారు.

## దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి గారు..



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 10పల్లె వెలుగు** ఈరోజు దేవగిరిపట్నం లో జరిగిన కార్యక్రమంలో ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమన్వయ సమితి ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి నానమ్మ సీతారామమ్మ దశదినకర్మకు హాజరై సీత రామమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి గారు చిత్రంలో బడే నాగజ్యోతి గారితో సాని కొమ్ము రమేష్ రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శీలం మధు ములుగు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కోకిల మహేష్ బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల మాజీ ఎంపీటీసీలు విషు?వర్ధన్ రెడ్డి మరియు మాచర్ల ప్రభాకర్ గారు తదితరులు ఉన్నారు..

## రైతు దీక్షకు మద్దతుగా



**కొడంగల్ పల్లె వెలుగు: ఫిబ్రవరి 10:** భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు కొడంగల్ లో జరగనున్న రైతు దీక్షకు మద్దతుగా, ముఖ్య అతిథిగా హాజరవుతున్న సందరరేగా తెలంగాణ మాజీ మంత్రి మరియు ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మరియు రాష్ట్ర యువ నాయకులు కార్తిక్ రెడ్డి, పిలుపు మేరకు మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో నెక్నాంపూర్ స్కూల్ దగ్గర నుంచి బయలుదేరి మధ్య దారిలో గల అప్పా జంక్షన్ వద్ద కె.టీ.ఆర్ ను కలిసిన వారిలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీద మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మాల్యాద్రి నాయుడు, బుద్దోల్ బాబు, శ్రీ బాబు, సుమన్, భాను చందర్, దిలీప్, ఆరీఫ్ మొహమ్మద్, సుమనళిని, మోనిష్ తది తరులు. తత్ ప్రస్త్యాత్ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, పార్టీ ఇతర నేతలు పాల్గొన్నారు.



## న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సరోజ్ గుప్తా,



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:** న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సరోజ్ గుప్తా, ఢిల్లీ ఆర్గనైజర్ ఆదర్శ్ మిశ్రాకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సీ) జాతీయ సెక్రటరీ జనరల్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య సర్ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు రక్షణ కల్పించాలని, మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ మహానగర పరిరక్షణ కోసం యమునా నదిని రక్షించాలని, దేశంలోని ప్రధాన నగరాలను కలుషిత బారి నుంచి కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని బ్యాంకర్ల పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అక్రమ బ్యాంకు ఖాతాలకు చెక్ పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ కొడిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## డ్రాప్ అవుట్ కాకుండా పిల్లలను పాఠశాల పంపించండి...

### గౌరిడిపల్లి ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సుధాకర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి పల్లె వెలుగు: ఫిబ్రవరి 10:** మండల పరిధిలోని గౌరిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొందరు పదవ తరగతి విద్యార్థులు. 9వ తరగతి విద్యార్థులు. మధ్య మధ్యలో బడికి రాకుండా పనులు చేస్తుండడంతో వారి దగ్గరికి గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సుధాకర్ రెడ్డి. ఉపాధ్యాయులు తిరుమలేష్ మరియు ఉపాధ్యాయ బ ృందం కలిసి లింగాల మండల పరిధిలోని దత్తారం కోమటికుంట గ్రామాలను సందర్శించి తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది. పిల్లలు వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా వారి దగ్గరికి వెళ్లి పిల్లలను పనిలో పెట్టుకో రాదని యజమానులకు సూచించారు. 14 సంవత్సరాలలోపు పిల్లలు పాఠశాలలో ఉండాలి కానీ బడిబయట ఉండరాదరి తల్లిదండ్రులకు సూచించారు. డ్రాపోర్టు కాకుండా పిల్లలను తల్లిదండ్రులు రెగ్యులర్గా పంపించాలని కోరారు.



## చెత్త సేకరిస్తున్న ఆటో రిక్షా, కార్మికుల, పరిస్థితి దయనీయం



**హైదరాబాద్ పల్లె వెలుగ ఫిబ్రవరి 10:** హైదరాబాద్: జిహెచ్ఎంసి స్వాచ్ ఆటో మరియు రిక్షా కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సోమవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి కి మరియు టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి కి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

**వినతిపత్రంలో ప్రస్తావించిన అంశాలు:** గత 30 సంవత్సరాలుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్న స్వఛ్ఛ ఆటో రిక్షా కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ ద్వారా స్వఛ్ఛ ఆటోలను పొందిన కార్మికులు ఇప్పుడు ఆ ఆటోల రవాణా పన్ను చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఆటోల పై రూ. 50,000/-ల నుంచి రూ. 1,00,000/- వరకు జరిమానా విధిస్తున్నారు, ఇది కార్మికులు భరించలేని భారంగా మారింది. గతంలో ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు కమిషనర్ ఆర్టీఓ అధికారులతో మాట్లాడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు, కానీ జీవో జారీ చేయకపోవడంతో సమస్య తిరిగి తలెత్తింది. స్వఛ్ఛ ఆటోల సీజ్ వల్ల కార్మికుల జీవనాధారం దెబ్బతినడంతో పాటు కాలనీల్లో చెత్త సేకరణ వ్యవస్థలో అంతరాయం కలుగుతుంది. ఇది కాలనీల్లో దుర్వాసన, చెత్త రోడ్ల మీద పడటం వంటి సమస్యలకు దారి తీస్తోంది. రోజువారీ వేతనాలతో ఆటోల నిర్వహణ, పిల్లల చదువు, వైద్యం, కుటుంబ ఖర్చులు నిర్వహించుకోవడం కష్టంగా మారింది. జరిమానాలు చెల్లించడమే కాకుండా స్వఛ్ఛ ఆటోలను కొనసాగించడం కూడా కార్మికులకు సాధ్యమయ్యేలా లేదు.

**కార్మికుల విజ్ఞప్తి:** తక్షణమే సీజ్ చేసిన స్వఛ్ఛ ఆటోలను విడుదల చేయాలి. ఆర్టీఓ అధికారులు ఆటోలను సీజ్ చేయకుండా శాశ్వతంగా ఈ సమస్యకు పరిష్కారం చూపించాలి. కార్మికుల జీవనోపాధిని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలి ఈ వినతిపత్రాన్ని డిప్యూటీ మేయర్ కి అందజేసి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర జిహెచ్ఎంసి సెర్చ్ ఆటో మరియు రిక్షా కార్మికులు, పాల్గొన్నారు.

## కీసరగుట్ట ధర్మకర్త గా నియమితులైన సగ్గు అనిత...



**కీసర పల్లె వెలుగ ఫిబ్రవరి 10:** కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త గా నియమితులైన సగ్గు అనిత ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ ,ధర్మకర్తలు గుడిసేని హరిక ృష? ,భీమిడి నీలం సంజీవరెడ్డి (కొండల్ రెడ్డి), పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్ ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి ,పలువురు నాయకులు ఉన్నారు.

## చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

### మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబి

**నందికొట్కూర్ ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** ఒకటి నుండి 19 ఏళ్ల మధ్య వయసులో ఉన్న చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలని చిన్నారులలో ఏర్పడే నులిపురుగుల నివారణ కు వైద్యులచే ఆల్బెండజోల్ మాత్రలు వేయించడం వల్ల పిల్లలు ఆరోగ్యం కరంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అన్నారు. సోమవారం పట్టణంలోనే బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి తో కలిసి కమిషనర్ ఎస్ బేబీ విద్యార్థినిలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నులి పురుగులు చిన్నారుల ఆరోగ్యంలో అవి చూపించే ప్రభావాన్ని డాక్టర్లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. నులి పురుగుల నివారణ కు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com